స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 సంచిక 92 | హైదరాబాద్ | సోమవారం | 9-4-1962 | 4 పేజీలు 7 నయాపైసలు

హరిద్వార్‌లో సాధు సమ్మేళనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

[illegible] ఏప్రిల్ 10 న హరిద్వార్‌లో ఒక సాధు సమ్మేళనం ఏర్పరుచుకుని యిటీవల భారత్ సాధు సమాజ్ పేర కార్యాలయం నుండి ప్రకటన వెలువడింది.

ఏప్రిల్ 14న భారత్ సాధుసమాజ్ కేంద్ర సంఘ సంస్థాధ్యక్షులు శ్రీ గుల్జారీలాల్ నందా (ప్రణాళిక, కార్మికమంత్రి) కమిటీ సమావేశానికి అధ్యక్షతన హస్తారు. ఏప్రిల్ 11 నుండి 14 వరకు స్వామి అఖండానంద్‌జీ మహారాజ్ అధ్యక్షతన పాలకవర్గం, జనరల్ కౌన్సిల్ సమావేశాలు జరుగును.

భారతజట్టు ఎవరెస్టు శిఖరారోహణ

22,000 అడుగుల ఎత్తునకు 4వ శిబిరం వేయడం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

ఎవరెస్టు శిఖరారోహణ భారతజట్టు 23,000 అడుగుల ఎత్తున 4వ శిబిరాన్ని వెలగొల్పినట్లు బృందనాయకుని నుండి సందేశ మందింది. ఏప్రిల్ 6వ తేదీన 3వ శిబిరాన్ని వెలగొల్పిందని జట్టు నాయకుడు మేజర్ దియాన్ నుండి విన్న ఉదయమిచటికి సందేశ మందినది. రెండవ శిబిరం 20,000 అడుగుల ఎత్తున వేయడం జరిగిందని జట్టులోని వారంతా క్షేమంగానున్నారని గూడ ఆ సందేశంలో వుంది. 3వ శిబిరం 21,00 అడుగుల ఎత్తున వేయబడింది.

101663

పదవీ విరమణ తర్వాత ప్రజాసేవకు డాక్టర్ ప్రసాద్ పూనిక

87 మంది ప్రభుత్వ ఉద్యోగులపై దర్యాప్తు

ప్రత్యేక పోలీసుసంస్థ నెలసరి నివేదిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

ఆరుగురు గెజెటెడ్ ఆఫీసర్లతోసహా 87 మంది ప్రభుత్వోద్యోగులపై ప్రత్యేక పోలీసుసంస్థ బహిరంగ దర్యాప్తు జరుపుతోందని అసంస్థ ఫిబ్రవరినెల నివేదికనుబట్టి తెలుస్తోంది.

ఆ గెజెటెడ్ ఆఫీసర్లలో రక్షణ మంత్రిత్వశాఖకు చెందిన ముగ్గురు సైనికోద్యోగులూ, గృహనిర్మాణ, వరదలా మంత్రిత్వశాఖకు చెందిన ఇద్దరు ఉద్యోగులూ ఒకర్తికమంత్రిత్వశాఖ ఉద్యోగి ఉన్నారు.

శిక్షలు

ఫిబ్రవరి నెలలో సైనిక దళానికి చెందిన ఒక కమీషన్డు ఆఫీసరూ, మరో ఆరుగురు వర్గీకృతోద్యోగులూ, 16 మంది ప్రైవేటు వ్యక్తులకూ మూడు సంవత్సరాలవరకూ జైలుశిక్ష, మొత్తం 10,160 రూపాయల జరిమానా విధించారు.

ఒక కంట్రాక్టరు వద్దనుంచి 500 రూ. ల లంచం కోరివుచ్చుకున్నందుకు కెప్టెన్ రాజారామ్ సింగ్‌పై కోర్టు మార్షల్ విచారణజరిపి ఉద్యోగము లోంచి బర్తరఫ్‌చేశారు.

మనీఆర్డరు చిరుదామాచారుల దొంగసంతకాలుచేసి 12 మనీఆర్డరుల సొమ్మును కాజేసినందుకు దెబ్బాబాట్ ఘట్టి అనే పోస్టుమన్‌కు మూడేండ్ల కఠినశిక్ష విధించారు.

అలాగే చిరువామాచారుల దొంగ సంతకాలు చేసి మొత్తం రూ.1810ల మనీఆర్డర్ల సొమ్మును స్వాహా చేసినందుకు మూలాబ్స్‌అనే పోస్టుమన్‌కు ఒక సంవత్సరం కఠినశిక్ష. రూ-500ల జరిమానా విధించారు-

నేరారోపణ

లంచాలు పట్టడం, అవినీతి, మోసం మొదలయిన నేరాలకు 17 మంది ప్రభుత్వోద్యోగులపై సమీక్షా కాలంలో దర్యాప్తు పూర్తిచేసి, నేరారోపణ చేశారు.

దొంగఆఫీసు రికార్డులు సృష్టించిన నేరానికి కేంద్రప్రజాపనుల శాఖలో పనిచేసే ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఒక అసిస్టెంటు ఇంజనీరు, ఒక డివిజనల్ అకౌంటెంటులపై నేరారోపణచేశారు.

అధికారికమైన ఉపకారం చేయడానికి రూ. 200ల లంచం పుచ్చుకున్నందుకు రక్షణశాఖకు చెందిన ఒక పరిశ్రమల స్పెక్టర్, మరో ఇద్దరు ఉద్యోగులపై నేరారోపణ చేశారు. ఒక కంట్రాక్టర్ల సంస్థ వద్దనుంచి లంచం పుచ్చుకున్నందుకు ఉత్తరమండలరైల్వేగూడ్సు క్లార్కుపై విచారణ జరుపుతున్నారు.

మారుపేర్లతో దొంగ పాస్ పోర్టులతో యునైటెడ్ కింగ్‌డంకు వెళ్ళ ప్రయత్నించిన యిద్దరు వ్యక్తులపయి నేరారోపణ చేశారు.

ప్రభుత్వ శాఖద్వారా చర్య

అవినీతి నేరాలకు గాను తగుచర్య తీసుకోవలసిందని అయిదుగురు గెజెటెడ్ ఆఫీసర్లతో సహా 49 మంది ప్రభుత్వోద్యోగుల కేసులను ఆయా శాఖల అధిపతులకు తెలియజేశారు.

నలుగురు గెజెటెడ్ ఆఫీసర్లతో సహా 38 మంది ప్రభుత్వోద్యోగులకు ప్రభుత్వ శాఖద్వారా శిక్ష విధించారు. నలుగురిని ఉద్యోగంలోంచి తొలగించారు. ఒకరు సర్వీసును అఖరుచేశారు. ఒకరిచే నిర్బంధంగా ఉద్యోగ విరమణ చేయించారు. తక్కినవారిని తదితర విధాల శిక్షించారు.

147 మెరినోజాతి గొర్రెలు

రష్యానుండి బొంబాయిచేరిక

బొంబాయి, ఏప్రిల్ 8

147 మెరినోజాతి గొర్రెలు ఏంటియా కంపెనీ "ఐరమంబరి" నౌక ద్వారా నేడు బొంబాయి చేరినవి.

రష్యా ప్రభుత్వము పై గొర్రెలను భారతప్రభుత్వ వ్యవసాయ, పశుపోషణ శాఖకు అంపింది.

28 రోజులపాటు నౌకలో ప్రయాణించి యిచటికిచేరిన వీటిని కాశ్మీరుకు తరలిస్తారు.

6400 టన్నుల భారీయంత్ర పరికరాలు, రష్యాతోడ్పడుతున్న ఉక్కు ప్లాంటులకు బాయిలర్లు, విశాఖపట్టణం, కలకత్తాలకు మూసెళుధ్రి యంత్ర విభాగాలు "ఐరమంబరి" నౌకలోనే యిచటికి తేబడినవి.

పాఠశాలకై భవన విరాళం

శ్రీమతి వెంకట జానకమ్మ ఉదారత

మాసాయిపేట, ఏప్రిల్ 8

మాసాయిపేట గ్రామము [శాభువనగిరి] వాసి కీ. శే. శ్రీ రాజా రామేశ్వర్ రావుగారి ధర్మపత్నియగు శ్రీమతి రాణివెంకట జానకమ్మగారు మాసాయిపేట గ్రామపాఠశాలకొరకు తమ స్వంత గృహము మరియు 2 ఎకరములు భూమిని విరాళ మిచ్చింది.

కొలంబియా సైనిక విమానం కూలి 31 మంది మృతి

బొగోటా, ఏప్రిల్ 8

కొలంబియా సైనిక సి-47 విమానములోని 31మంది చనిపోయివుంటారని భావించబడుచున్నది.

విమానము తూర్పు అండెస్ పర్వతాల ప్రాంతమందు 4000 మీటర్ల ఎత్తున ఎల్ నెవాడోలో కూలిపట్టు దానిని వెతకుటకు బయలుదేరిన విమానాలు నేడు ఉదయము కనుగొన్నవి.

విముక్తి పొందిన ఖయిదీలు, పోలీసు అధికారులు 28మంది, 6గురు సిబ్బందితో గత శుక్రవారం అనారోగ్యుఅరా పెనాల్ కాలనీనుండి బయలుదేరిన విమానము ఆచూకీ తెలియకుండా పోగా వెతకుటకు విమానాలు బయలుదేరి నేడుఉదయంకనుగొనగలిగినవి ధ్వంసమైన విమానం చుట్టూరా బ్రతికియున్న వారెవరూ కన్పించలేదు పరిసరాలను తుంగాగా గాలించుటకు యీరోజు పౌలికాప్టర్లు అంపబడినవి.

శ్రీ జె. పి. ఎల్. గ్విన్‌కృషికి ప్రశంస

వీడ్కోలుసభలో విద్యామంత్రిచే

హైదరాబాద్, ఏప్రిల్ 8

రాష్ట్రవిద్యాశాఖ కార్యదర్శి శ్రీ జె. పి. ఎల్. గ్విన్ 6 నెలలపాటు సెలవుపై వెళ్ళుతున్న సందర్భంలో ఆయన తన అధికార కార్యకలాపాలు విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎల్.ఎస్. గుప్తకు నిన్నఒప్పగించారు.

ఈ సందర్భంలో విద్యాశాఖాధికారులు సిబ్బంది శ్రీ జె. పి. ఎల్. గ్విన్‌కు ఘనముగా వీడ్కోలిచ్చారు. వీడ్కోలుసభకు రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షత వహిస్తూ శ్రీగ్విన్ విద్యాశాఖ కార్యదర్శిగావుండి చేసినకృషిని పేర్కొని ఆయనను అభినందించారు. శ్రీ గ్విన్ తమకుఅరిగిన గౌరవానికి కృతజ్ఞతలు తెలుపుతూ అధికార నిర్వహణలో సహకరించిన అధికారులను సిబ్బందిని ప్రస్తుతించారు.

నగరంలోని మురికి వాడల పునర్నిర్మాణం

సత్వరచర్యల తీసుకుంటామని మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 8

సుందరమైన హైదరాబాదు నగరములో మురికి వాడలు ఉనికి వలన దీనిని ఆదర్శ నగరముగ అభివృద్ధి చేయుటకు ఆటంకము కలుగుచున్నదని గుర్తించి లోనివచ్చిన పేద ప్రజల వసతి పరిస్థితులు తమకు అత్యంత మానసిక బాధను కలిగిస్తున్నాయనియు ప్రభుత్వము తక్షణమే నగరంలో మురికివాడల పునర్నిర్మాణముపట్ల తగు చర్య తీసికొనగలదని మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నేటి సాయంత్రం మల్కాపేట నేషనల్ హాట్స్ యూనియన్ ఆధ్వర్యములో జరిగిన సభలో ప్రకటించారు పేద ప్రజలకు ప్రత్యేకముగా స్థలమును సేకరించి కాలనీలలో గృహనిర్మాణము చేయుట మంచిదని తమ అభిప్రాయము వ్యక్తపరిచారు వీరు. అయితే విశాల స్థలములలో పేదలకు గృహనిర్మాణము జరుగాలని సూచించారు. తాము పి. ఐ. బి. వారు చేసిన సౌకర్యాలను పరిశీలించగలమని, కొన్ని ప్రాంతాలలో [illegible] బోర్డువారు అలక్ష్యము వహించుటను తీవ్రముగ విమర్శించారు.

రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ జి. వెంకటస్వామి ఈ సభకు అధ్యక్షత వహించారు. హైదరాబాద్ పాతనగరం నేషనల్ హాట్స్ యూనియన్ శాఖ అధ్యక్షులు శ్రీ కె. యం. ఖాన్ అతిథులను పరిచయం చేశారు

పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ తమ ప్రసంగంలో పేదల పరిస్థితులను అభివృద్ధి చేయుటకు తమ హయాంలో ప్రత్యేక కృషి జరుగగలదని హామీ యిచ్చారు. శ్రీ అహమద్ అలీఖాన్‌ను వివిధ సంస్థల వారు పుష్పమాలాలంకృతులను చేసి ఘన స్వాగతమిచ్చారు.

శ్రీ యం. యం. హాష్మీ, యం. ఎల్. ఏ, మాజీ యం. ఎల్. ఏ. శ్రీ అబ్దుర్ రహమాన్ తమ ఉపన్యాసాలలో మన దేశంలో ప్రజాస్వామిక ప్రభుత్వము సోషలిజం స్థాపించుటకు కంకణము కట్టుకొనినందున తదనుగుణ్యంగా మీదల ఆహారము, వస్త్రము, గృహములపట్ల ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమివ్వాలని ఉద్ఘాటించారు. శ్రీ కె. యం. ఖాన్ తమ మెమొరాండంలో, వజీర్‌సింగ్ బోర్డు, తక్కువ రాబడిగల వారికి గృహనిర్మాణ క్రింద ఉన్న గుడిసెలను మరలించకుండ వారున్న స్థలాలలోనే గృహాలను నిర్మించాలని స్పష్టపరిచారు ఇతర చోట్లకు గుడిసెలవారిని వెళ్ళకొట్టే పక్కా బోర్డుకు లేదని పేర్కొన్నారు.

శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య, శ్రీ మీర్ అహమద్ అలీఖాన్, యిరోజు సాయంత్రంఆజంపూరా, మలక్‌పేట, పూల్‌బాగ్, శంకర్‌నగర్ మ్యునిసిపల్ వర్కర్స్ కాలనీ, బోవరెన్స్ కాలనీ, దబీర్‌పూరాలోని సి.ఐ.బి ఇండ్లు, గుడిసెల ప్రాంతములు రెండు గంటలు పరిశీలించి, అనంతరం సమావేశమైన వారి సమస్యలను కనుగొన్నారు. శ్రీ కె. యం. ఖాన్ మంత్రులకు అనుసరించారు. ఇరువురు మంత్రులకు వారు తిరిగిన ప్రాంతములలో ఘనస్వాగతం యివ్వబడింది. (ప్ర. వి)

బిరుదుల ప్రదానోత్సవం

ఏప్రిల్ 28వ తేదీన రాష్ట్రపతిచే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

రాష్ట్రపతి భవనంలో 1962 ఏప్రిల్ 23వ తేదీన ఏర్పాటుకానున్న బిరుదుల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి డా. రాజేంద్రప్రసాద్ భారత రిపబ్లిక్ దినోత్సవం నాడు ప్రకటించిన అవార్డులను ఆయా వ్యక్తులకు స్వయంగా అందచేస్తారు. ఈ సమయంలోనే రాష్ట్రపతి ముగ్గురు గొప్ప సంస్కృతి విద్వాంసులకు, ఒక ప్రఖ్యాత వంశీకుడికి సన్మానం జరూరాత్ చేస్తారు.

పద్మవిభూషణ బిరుదు సంపాదించిన వారిలో పశ్చిమ బెంగాలు గవర్నరు శ్రీమతి పద్మజానాయుడు, పద్మభూషణ బిరుదు సంపాదించిన వారిలో న్యూఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి చెందిన కర్నల్ మహాంతి సీతారామారావు, పార్లమెంటు సభ్యుడు శ్రీ మోటూరి సత్యనారాయణ, పద్మశ్రీ బిరుదు సంపాదించిన వారిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వకార్యదర్శి, అడిషనల్ డెవలెప్‌మెంటు కమిషనరు అయిన శ్రీ వి. వరదరాజన్ కూడా ఉన్నారు.

రాష్ట్రపతి భవనంలో జరిగిన సభలో నిర్ణయ ప్రకటన

పరమ సాధుమూర్తి, ఉత్తమ మనీషి అని డాక్టర్ రాధాకృష్ణన్ ప్రభృతుల ప్రశంస

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

భారతాధ్యక్షుడు పదవీ విరమణ తర్వాత పాట్నాలోని సదాఖత్ ఆశ్రమంలో ఉంటూ తమ మిగతా జీవితాన్ని ప్రజాసేవలో గడుపగలమని డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు తెలిపారు.

"వాళ్లో ఇంకా ఎంత శక్తి మిగిలిఉన్నదో నేను ఎరుగను. అందువల్ల నేను ఏమి చేయగలనో ఇప్పుడు తేల్చి చెప్పలేను. కాని ఒకటిమాత్రం నిజం. ప్రజాసేవ చేయాలన్న తీవ్రమైన ఆకాంక్ష వాళ్లో కలదు" అని డాక్టర్ ప్రసాద్ వివరించారు.

రాష్ట్రపతి భవనంలో ఢిల్లీ రచయితలు, కళాకారులు డాక్టర్ ప్రసాద్ గౌరవార్థం ఏర్పరచిన సమావేశంలో ప్రసంగిస్తూ పై విధంగా తెలిపారు.

ఉపాధ్యక్షులు డా. రాధాకృష్ణన్, కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహద్దుర్ శాస్త్రి, శ్రీ రాజేంద్రప్రసాద్ త్వరలో పదవీ విరమణ చేయనుండటాన్ని ఎంతో బాధాకరమైన అనుభూతితో వర్ణిస్తూ ఇన్నాళ్ళనుండి రాజేంద్రప్రసాద్ రాష్ట్రపతి భవనంలో గడుపడాన్ని తమ మధుర స్మృతులను వివరించి చెప్పారు.

కళాకారులు నృత్యం సంగీతం మధురమైన పాటలను వినిపించారు. పాపన్ నంబూరు (కేరళ) దేవరెడ్డి నేత్ (హిందీ) దేశ్‌పాండే (మరాఠి) లాంటి ప్రఖ్యాత కవులు దేశభక్తి యుతమైన తమ రచనల చదవి వినిపించారు. గాయక బృందం మహాత్ముని ప్రియతమమైన వైష్ణవ జనతో అన్న గేయాన్ని పాడారు కీర్తిశేషులు పండిత్ బాలకృష్ణశర్మనివాస్ కూతురు నృత్య రీతుల కొన్నింటిని ప్రదర్శించారు.

స్థానిక చిత్రకారుడు వేసిన డాక్టర్ ప్రసాద్ తైలవర్ణ చిత్రాన్ని ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ వారికి బహూకరిస్తూ డాక్టర్ ప్రసాద్ ఆదర్శ జీవితం అన్ని శాఖలలో ప్రజలకు ఉత్సాహాన్ని ఇవ్వగలదని అన్నారు.

"నమ్రత మానవత్వం పుణికిపుచ్చుకొనిన వ్యక్తి డాక్టర్ ప్రసాద్. వారితో కలసి పనిచేసిన వారికి ఎప్పుడూ అండగా ఉండేవారు. అందుకు వారి నుండి శక్తిని ఉత్సాహాన్ని పూరించుకొనేవాను" అని డాక్టర్ రాధాకృష్ణన్ వర్ణించారు

లాల్‌బహద్దుర్ శాస్త్రి మాట్లాడుతూ మార్పు అనేది ప్రపంచ లక్షణమని శాశ్వతమనం ఎప్పుడూ అగదని అయినా చరిత్రలో కొందరు పురుషులు తమతో సంబంధం కల వ్యక్తి దానిపైనా ముద్రను వేస్తారని వారి ప్రభావం కాన్పిస్తూ ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమం రాష్ట్రపతి భవనంలోని అశోక గదిలో జరిగింది. ఆ గది గోడలపై ఒకవరి దృష్టిని ప్రకటిస్తూ డాక్టర్ ప్రసాద్ త్వరలో ఈ భవనాన్ని వీడి వెళ్ళనున్నారు. కాని ఇక్కడ పనిచేసే వారు సాధువులాంటి ఈ పురుషుని ఎప్పుడూ మరచిపోలేరు అని మాట్లాడారు లాల్‌బహద్దుర్ శాస్త్రి.

తులసీదాస్ రచనల నుండి ఒక ఉపమానాన్నిస్తూ డాక్టర్ ప్రసాద్‌కు అది పూర్తిగా వర్తిస్తుందన్నారు లాల్‌బహద్దుర్ శాస్త్రి. రాజు తనకు గల అధికారంవల్ల ప్రజానీకుడు అవడము సహజం కాకపోవడం కష్టమైన విషయం కాని రాష్ట్రపతి పదవిలో ఉంటూగూడా రాజేంద్రప్రసాద్ నీటి బొట్టు అంటని తామరాకువలె వుండగలిగారు అని అన్నారు.

ప్రఖ్యాత మరాఠి రచయిత శ్రీ సాహెబ్ ఖర్లేకర్ డాక్టర్ ప్రసాద్ జాతికి చేసిన సేవ అమోఘమని మన దేశములో ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేశారని తెప్పారు.

ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ మన్నారాయణ డాక్టర్ ప్రసాద్ నిస్వార్థ ప్రజాసేవకుడు వాయకుడు అని ప్రస్తుతించారు. హిందీ రచయిత పత్రికారచయిత మాథెవ్ డాక్టర్ ప్రసాద్ సాహిత్య కృషిని వివరించారు.

డాక్టరు ప్రసాద్ తమకు తెలిపిన అభినందనకు సమాధానమిస్తూ కృతజ్ఞతల తెలుపడానికి తమవద్ద అధికపదజాలం లేదని అందరికీ కృతజ్ఞతలు అందజేస్తున్నామని పదవీ విరమణ తర్వాత తమ ఆశ్రమానికి వెళ్ళగలమని అన్నారు.

ఈ కార్యక్రమాన్ని చిత్రకళా సంఘం ఏర్పాటు చేసింది.

పశ్చిమ ఇరియన్‌కు ఇండోనీషియా పోరాట దళాలు

జకార్తా, ఏప్రిల్ 8

పశ్చిమ ఇరియన్ పోరాట దళాల కమాండెంటు ఎస్. సువేజన్ నేడు అంబోయివాలో చేసిన ప్రకటనలో త్వరలోనే ఇండోనీషియా రెగ్యులర్ దళాలు పశ్చిమ ఇరియన్ యుద్ధరంగానికి బయలుదేరగల వన్నారు.

తన సైన్యం నుండే ఈ దళాలు సంపాదించాయని ఇండోనీషియా ప్రభుత్వం పశ్చిమ ఇరియన్ గెరిల్లాలకే శిక్షణ ఇచ్చి పోరాటానికి పంపుటకు నిశ్చయించిందని సూచించారు వీరు-

గంగానదిలో పడవ మునిగి 6 గురి మరణం

కలకత్తా, ఏప్రిల్ 8

ఇచటికి 20 మైళ్లు దూరమున గంగా నదిలో 80 మంది ప్రయాణికులతో కూడిన ఒకపడవ మునిగి స్త్రీలు, పిల్లలతోసహా 6 గురు వ్యక్తులు మరణించారు. రక్షణచర్యలవల్ల 30 మంది బయటపడ్డారు. తక్కినవారిగాలింపు జరుపబడుతోంది.

బొలారం ఇ.ఎమ్.ఇ. శిక్షణ కేంద్రం దగ్గర ఒక వ్యక్తి హత్య

శిక్షణ కేంద్ర ఫస్టు బటాలియన్‌కు చెందిన కాజీనన్నీ అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 8

కాగయ్య అను 45 యేండ్ల కట్టెలు కొట్టు నరుని కాజీ నన్నీ అను 25 యేండ్ల యువకుడు నేటి ఉదయము హత్య చేశాడు.

బొలారం ఇ.ఎమ్.ఇ. ఫస్టు బటాలియన్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుచున్నట్టి కాజీ నన్నీని పోలీసు అరెస్టు చేసింది.

సమీప గ్రామమగు కొంకూరుకు చెందిన కాగయ్య కట్టెలుకొట్టికిస్తుండేవాడనీ, ఈరోజు ఉదయము అతడు ఫస్టు బటాలియన్ శిక్షణ కేంద్రము సమీపాన కట్టెలు కొట్టుచుండగా కాజీ గొడ్డలి లాగుకొని దానితోనే అతనిని కొట్టాడనీ, ఆ దెబ్బతో అతడు తీవ్రముగా గాయపడి వెంటనే మరణించాడని పోలీసువర్గాలద్వారా తెలిసింది. పోలీసు యీ పరిశోధనలు జరుపుచున్నది.

కాంగోనుండి భారత సైనికుల తొలిజట్టు తిరిగిరాక

బొంబాయి, ఏప్రిల్ 8

కాంగోకు వెళ్ళిన భారత సైనికుల తొలిజట్టు 18 నెలలు అచట గడిపి మొన్నరాత్రి యిచటికి తిరిగివచ్చింది. 160మంది సైనికులతో కూడిన యీ జట్టుకు బ్రిగేడియర్ కె. ఎ. యస్. రాజా నాయకత్వం వహించారు.

ముఖ్యమంత్రి విజయవాడ ప్రయాణం

హైదరాబాద్, ఏప్రిల్ 8

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి యీ రోజు రాత్రి విజయవాడకు బయలుదేరి వెళ్ళారు. విజయవాడ దక్షిణ నియోజక వర్గంలో హెచ్చెల్సీ ప్రధానాలయం అయిన శ్రీశ్రీ 10వ తేదీని యిచటికి వస్తారు.

రవాణా మరియు కార్మిక మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి కూడ వారితోపాటు విజయవాడ వెళ్ళారు

వావిళ్లలో కమ్యూనిస్టు కార్యకర్త హత్య

హైదరాబాద్, ఏప్రిల్ 8

వరంగల్ జిల్లా మానుకోట తాలూకా వావిళ్లలో మార్చి 31న ఒక కమ్యూనిస్టు కార్యకర్త హత్యచేయబడినదని యిచట కమ్యూనిస్టు కార్యాలయానికి సమాచారమందింది. ఇతర వివరాలేవీ తెలియలేదు

రూర్కేలా కర్మాగారానికి రోజుకు 4 లక్షల నష్టం

మూడు కొలుములల్లో రెంటి మూసివేత

రూర్కెలా, ఏప్రిల్ 8

రూర్కేలా ఉక్కు కర్మాగారంలోగల మూడు కొలుములలో రెండు మూయబడటం, మూడవది రిపేరులో ఉండటం వల్ల ఈ ప్రాజెక్టుపై రోజుకు నాల్గు లక్షల రూపాయల నష్టం వస్తున్నదట.

ఏప్రిల్ 8వ తేదీన రెండు కొలుములు మూసివేయబడినవి. ప్రాజెక్టు జనరల్ మేనేజర్ ఎస్. టి. రాజా ఈ విషయాన్ని నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు. ఈ లాకౌట్‌వల్ల 450 పనివారలు 250 సాంకేతిక వ్యక్తులు జీతాలిచ్చి నిరుద్యోగానికి గురి అవుతున్నారు- కొందరు కార్మికులు క్రమశిక్షణారాహిత్యంగా మందకొడిగా పని చేస్తున్నారనే కారణాన ఈ లాకౌట్ జరిగింది. వేరే గత్యంతరం లేక మేనేజిమెంటు జట్టి విధానాన్ని అరికట్టవలసి వచ్చింది. ఇది చాలా దురదృష్టకరమైన విషయమని ఎస్-టి- రాజా తెలిపారు.

నేపాల్ తిరుగుబాటు దార్ల ఆధీనంలో రెండు స్థావరాలు

కాట్మాండు, ఏప్రిల్ 8

నేపాల్ సిక్కిం సరిహద్దులో నేపాల్ ప్రభుత్వ వ్యతిరేక తిరుగుబాటుదారులు రెండు స్థావరాలను తమ కంట్రోలులో ఉంచుకొని, ఆ పరిసర ప్రాంతాలపై దాడి చేస్తున్నారని అధికారికంగా తెలుస్తున్నది. థ్యాంగ్‌చా, పోమిమింగ్ అను యీ రెండు తిరుగుబాటుదార్ల స్థావరాల ప్రభుత్వము సైన్యాన్ని వినియోగించి అక్రమించుకోగలదని అధికారికంగా తెలుస్తున్నది.

ఇక్కడ తిరుగుబాటుదార్ల చర్యల వల్ల ప్రభుత్వ పక్షానికి, తిరుగుబాటుదార్లకుగూడా నష్టం కల్గుతున్నది. తిరుగుబాటుదార్లు ప్రభుత్వ సైనిక పోలీసు కేంద్రాలపైన ఆయుధాలు, మందుగుండు సామగ్రి కొరకు ప్రభుత్వ ఖజానాలపైన దాడి చేస్తున్నారు.

పాఠశాలలకు ఐచ్ఛిక సెలవుల రద్దు

ఐచ్ఛిక సెలవులను సాధారణ సెలవులుగానే పరిగణించాలని ప్రభుత్వ ఉత్తర్వు

హైదరాబాద్, ఏప్రిల్

రాష్ట్రంలోని అన్ని పాఠశాలలందు ఐచ్ఛిక సెలవులను సాధారణ సెలవులుగా పాటించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. కాని పాఠశాల పనిదినాలు తగ్గకుండా చూడాలని, తద్వారా పాఠంలో యితర సెలవు రోజులలో పాఠశాల పని చేయాలని అందు కోరబడింది.

మేడ్చల్ రేడియో ప్రెయిరింగ్ పాఠశాల

హైదరాబాద్, ఏప్రిల్ 8

మేడ్చల్ ప్రభుత్వ ప్రాథమిక శిక్షణాలయము వార్షికోత్సవము 1 ఏప్రిల్ సాయంత్రము 5 గంటలకు జరుగును.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ రామమూర్తి నాయుడు వీడ్కోలు ఉపన్యాసమిత్తురు

హైద్రాబాదు సాంస్కృతిక సంఘం

నూతన కార్యవర్గం

హైద్రాబాద్, ఏప్రిల్ 8

హైద్రాబాదు సాంస్కృతిక సంఘ సభ్యులు యీనెలన శ్రీ పి.వి.జాజాశంకర్ అధ్యక్షతన సమావేశమై సంస్థ నూతన కార్యవర్గానికి యీ క్రిందివారిని యెన్నుకొన్నారు.

అధ్యక్షు ఉపాధ్యక్షులు శ్రీయుతులు పి.బి. ఆంధ్రూస్, పి. రమేశ్, ప్రధాన కార్యదర్శి- శ్రీ సి.ఎస్. ఆంధ్రూస్, సహాయ కార్యదర్శి గోలాధికారి- శ్రీ పి. మాత్యూస్.

శ్రీ పి. వి. రమేశ్ సంస్థ కార్యవర్గానికి యెన్నికైన నూతన సభ్యులకు స్వాగతం చెప్పి సంఘ ఆశయాలను జ్ఞాపకమవి వరించారు. సాంస్కృతిక ప్రదర్శనాల అనంతర శ్రీ ఆర్. రంగనాథం వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

చీఫ్ మెడికల్ ఆఫీసర్

కర్నూల్

డా॥ అబుల్కలాంబద్రొద్దీన్

ఇట్లు వ్రాయుచున్నారు. నేను యిది వ్రాయుటకు చాల సంతసిస్తున్నాను. పది సంవత్సరములు మండి అవసరమనిపించినపుడల్లా నేత్ర పరీక్ష నిపుణులు డాక్టర్ లుఖ్మాన్ గారితో నేత్ర పరీక్ష చేయించుకొనుచున్నాను. మరియు వారు ఎన్నిక చేసిన కంటి అద్దములే వాడుచున్నాను. చాల లాభకరంగా కండ్లకు ఆరోగ్యంగా రుజువు అగుచున్నవి. తుదధ్యనే నా కుమారుని కంటి పరీక్ష డాక్టర్ లుఖ్మాన్ గారిచే చేయించి, కంటి అద్దము యిప్పించితిని. వా కూతురుకు యీ తోడువల్ల చాల లాభకరమనిపించినది. డాక్టర్ లుఖ్మాన్ గారు కంటిపరీక్షా నిపుణత్వములో పాటిలేని గొప్ప అనుభవజ్ఞుడనుటలో యేలాంటి సందేహములేదు. వీరి అనుభవమువల్ల యెల్లరును లాభపడుదురని ఆశిస్తున్నాను. వా అనుభవమే వీరి గొప్ప తనమును యెల్లరకు తెలియచేసి వారును లాభపడుటకు ప్రోత్సహించినది.

24-8-59 (సం)

మీరును మీ నేత్ర వ్యాధులు దూరములేసికొని ఆరోగ్యము పొందుటకు డాక్టర్ గారి సేవలు పొందగలరు.

నోట్:- మహిళలకు ప్రత్యేక వర్గాయేర్పాట్లు గలవు.

సమాచారపత్రికలు

దిగుమతి విధానం

అమలు వివరాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

1962 ఏప్రిల్ 1988 మార్చి కాలానికి న్యూస్ ప్రింటు దిగుమతి విధానాన్ని గత నెల 31 న వెలువడిన దిగుమతి వ్యాపార కంట్రోలు విధాన పుస్తకంలో (రెడ్‌బుక్)లో ప్రకటించారు.

వార్తాపత్రికల, పత్రికల ముద్రాపకులకూ, ప్రచురణ కర్తలకూ తమ న్యూస్‌ప్రింటుకోటాలో కొంతభాగానికి వాస్తవిక వాడకందార్ల లైసెన్సు లిస్తారు. మిగిలిన భాగాన్ని దిగుమతుల నుంచి, నేపా న్యూస్ ప్రింటు ఫ్యాక్టరినుంచీ సప్లై చేస్తారు.

వచ్చే 12 నెలలకు న్యూస్ ప్రింటు కోటాను కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వ శాఖకు చెందిన భారత వార్తా పత్రికల రిజిస్ట్రారు కార్యాలయంతో సంప్రదించి నిర్ణయిస్తారు. పేజీ సైజు, 1957 లో ప్రచురించిన పుటలసగటుసంఖ్య, ప్రచురణ ఆదిచ్ఛిన్నమైన వచ్చే వివరం, 1961 లో ఆ పత్రిక సర్క్యులేషను - వీటిని ఆధారముగా తీసుకుని ఆ పత్రికకు ఎంత మొత్తం న్యూస్‌ప్రింటు యివ్వాలో నిర్ణయిస్తారు. దానిలో 10 శాతము కోతకోసి కోటా నిర్ణయిస్తారు. నేపా ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయిన స్వదేశీ న్యూస్ ప్రింటుతో ఆ లోటును భర్తీ చేసుకోవచ్చును. అయితే సమీప కాలంలో (ఒక సంవత్సరములో) వార్తాపత్రికలకు యివ్వవలసిన న్యూస్‌ప్రింటు మొత్తం 100 టన్నులకంటే తగ్గిన వార్తా పత్రికల విషయంలో ఈ 10 శాతం కోత వర్తించదు. నేపా న్యూస్‌ప్రింటు కోటాకై ప్రత్యేక దరఖాస్తులను భారత వార్తా పత్రికల రిజిస్ట్రారుకు పంపుకోవాలి.

సర్క్యులేషనులో పెరుగుదల కారణముగా, దైనిక వార్తాపత్రికలఅదనపు న్యూస్‌ప్రింటు అవసరాలను అన్నిటినీ తీర్చటం 1960 ఏప్రిల్ తరువాతసాధ్యపడదు. 1961 ఏప్రిల్ - 1962 మార్చి కాలంలో సర్క్యులేషనులో పెరుగుదలకూ, ఎన్నికలసమయంలో పెరుగుదలకూ వార్తా పత్రికలకు యిదివరకే కోటాలిచ్చారు. ఈ కోటాను క్రమబద్ధంచేసేందుకు వార్తా పత్రికల ప్రచురణకర్తలు తిరిగి రెగ్యులర్ దరఖాస్తు పెట్టుకోవాలి. దానితోబాటు, ఆ సంవత్సరంలోనూ, ఎన్నికలు జరిగిన నెలలలోనూ సర్క్యులేషనులో వాస్తవిక పెరుగుదలను ధ్రువపరిచే ఛార్టర్ అకౌంటెంటు సర్టిఫికెటును కూడా జత పరచాలి.

న్యూస్ ప్రింటు కోటాకోసం వాస్తవిక వాడకందార్లు పూర్తి సమాచారమిస్తూ తమ దరఖాస్తులను 1962 మే 15 వ తేదీలోగా అందేటట్లు ఎగుమతి, దిగుమతి శాఖ ప్రధానకంట్రోలరుకు పంపుకోవాలి.

విదేశమారకద్రవ్యం తీవ్ర కొరత వల్ల దినపత్రికల ప్రచురణకర్తలకు పరిమిత మొత్తంతప్ప వారు కోరినంత కేటాయించడం సాధ్యంకాదు. అమలులోవున్న మామూలు పద్ధతిని దృష్టిలో పెట్టుకుని, కొలంది నెలవత్సరాల క్రిందట నెలకొల్పబడిన వార్తా పత్రికల నిర్వహణ సామర్థ్యాన్ని దృష్టిలో పెట్టుకుని మొదటి మూడు నెలలల్లోమాత్రం నేపా న్యూస్‌ప్రింటు కేటాయించడం జరుగుతుందనీ, అవసరమైతే మొదటిసంవత్సరం మిగిలిన 9 నెలలలోనూ, మొదటి మూడు నెలలలో పత్రిక సర్క్యులేషను 10,000 ప్రతుల గరిష్ట మొత్తానికి పెరిగితే,- అది మొదటి మూడునెలలలోని పగటున సర్క్యులేషనుకంటె నూటికి 25 వంతులకంటె ఎక్కువకాకుంటే - అదనపు న్యూస్‌ప్రింటు యివ్వడం జరుగుతుందని నిర్ణయించారు.

రెండవ సంవత్సరములోనూ ఆ తర్వాత, అట్టి పత్రికను ప్రస్తుత వార్తా పత్రికలతో సమానంగా పరిగణించి, న్యూస్‌ప్రింటు కేటాయింపునకు సర్క్యులేషను పెరుగుదల అంతకు ముందు సంవత్సరంకంటె పదిశాతం ఎక్కువ వుండరాదు

న్యూస్‌ప్రింటు కేటాయింపునకు, కొత్త దినపత్రిక స్టాండర్డుసైజు పేజీలు 8 పేజీలు కలిగిఉండాలి. మిగతా పత్రికలకు పేజీలసంఖ్య న్యాయమైనదిగా వున్నదానినిబట్టి న్యూస్‌ప్రింటు కేటాయిస్తారు. కొత్తపత్రికలు, 1957 లో లేనటువంటి పత్రికల విషయంలో పుటలసంఖ్య పత్రికల రిజిస్ట్రారుతో సంప్రతించి నిర్ణయించడంజరుగుతుంది. ప్రస్తుతం వున్న పత్రికల పేజీలసంఖ్య పెంపుదలకు అభ్యర్థనలువంపేటప్పుడు ప్రత్యేక సందర్భాలలో యోగ్యతాయోగ్యతలను బట్టి వాటిని పరిశీలిస్తారు.

సాలుకు 40 టన్నులకంటె తక్కువ న్యూస్‌ప్రింటు కేటాయింపుగల చిన్న పత్రికలవిషయంలో లైసెన్సులను, ఆదాయపుపన్ను ధ్రువపత్రం తప్పనసరం లేదు.

రంగంలోని దిగుమతి వ్యాపారులు వాడకందార్ల లైసెన్సులను యథేచ్ఛగా సేకరించి, ఆ లైసెన్సులమేరకు సరుకు దిగుమతి చేయవచ్చు. అయితే లైసెన్సింగు అధికారులనుంచి అందుకుగాను అనుమతిపత్రం పొందిన మీదటనే సరుకు దిగుమతి చేయాలి.

ముద్రణకు ఉపయోగించే తెల్లకాగితము బరువు ఒక చదరపు మీటరు 50 గ్రాములకు తక్కువవుండకూడదు పాఠశాలలు, కళాశాలలలో వాడకానికి ఆమోదించబడిన పాఠ్య గ్రంథాల ప్రచురణకు ప్రచురణకర్తలనుంచి ముద్రాపకులనుంచి గ్లేజ్ కాగితం దిగుమతికివచ్చే దరఖాస్తులు, అట్టి గ్లేజ్ కాగితం లేక స్టాండర్డు న్యూస్ ప్రింటు అవసరమనిఆయా రాష్ట్రాలవిద్యాశాఖ డైరెక్టర్లనుంచి గాని విశ్వవిద్యాలయాల రిజిస్ట్రార్లవద్దనుంచిగాని ధ్రువపత్రంపంపితే దరఖాస్తులుపరిశీలిస్తారు అంతకుముందు రెండు గడువుకాలాలలోనూ ఎగుమతుల పెంపుదల పథకం క్రింద గ్లేజ్ న్యూస్ ప్రింటు దిగుమతికి లైసెన్సులు పొందలేదని దరఖాస్తుదారులు ఒక పత్రం రాశాలుచేయాలి. నిర్ణీతకాలములో అట్టి లైసెన్సులను వారు పొంది ఉంటే వాటి వివరాలు, ఎంతమొత్తానికి లైసెన్సు ఉన్నదీ నివరముగా తెలియపరచాలి.

పాఠ్య గ్రంథాలు గాక యితర గ్రంథాల ప్రచురణకర్తలనుంచి వీనలు వాడకంకోసం వచ్చే దరఖాస్తులు స్టాండర్డు న్యూస్‌ప్రింటు దిగుమతి (1 చదరపు మీటరు బరువు 52 గ్రాములు) కి మాత్రం పరిశీలింపబడతాయి. 1960 లేక 1961 లో దిగుమతి చేసుకున్నటువంటి లేక దేశీయ న్యూస్‌ప్రింటు నుంచి ఎంతవాడుక చేసినదీ ఛార్టర్డు అకౌంటెంటునుంచిసర్టిఫికెటుపంపాలి.

ఆ పర్టిలోపాకెఫిగ టుటుతసంవత్సరము ప్రచురించిన గ్రంథాల జాబితా 1962లో ప్రచురించదల్చిన గ్రంథాల జాబితాలను జతపరచాలి. అంతకు ముందు రెండు నిర్ణీతగడువులలోనూ స్టాండర్డు న్యూస్‌ప్రింటును ఎగుమతుల ప్రోత్సాహక పథకముక్రింద లైసెన్సు పొందలేదని ఒక వాఙ్మూలం ఇవ్వాలి. ఒకవేళ అట్టి లైసెన్సులు పొందివుంటే వివరాలు తెలియపరచాలి.

స్టీరియో ప్లాంగులు, రబ్బరు బ్లాంకెట్లు, ముద్రణ యంత్రాల విడిభాగాలు, దేశములో లభ్యములేని యితర అత్యవసర సరుకుల కోసము దినపత్రికా సంస్థలనుంచి వాడకము కోసము వచ్చే దరఖాస్తులు, ప్రచురణ కర్తకుగానిముద్రాపకునికాగాని స్వంత ముద్రణాలయము వుండే పక్షములో పరిశీలించబడతాయి. ఆ మొత్తము ఎందుకవసరమైనదీ, 1961లో వాడు ఎంత వాడుకచేసిందీ తెలుపుతూ ఛార్టర్డు అకౌంటెంటు సర్టిఫికెటు కూడా పంపాలి. హైస్పీడు రోటరీ పెస్సులలో ముద్రించబడే దినపత్రికల విషయములోనే హైస్పీడు రోటరీ పెస్సులకుసంబంధించే దరఖాస్తులు పరిశీలించబడతాయి.

ఫొటోగ్రాఫిక్ పరికరాలు, రాగి రేకులు, తుత్తునాగం రేకులు, బ్లాకులు తయారు చేసే పరికరాలు, దిగుమతికి వచ్చే దరఖాస్తులు, ప్రచురణ కర్తలు లేక ముద్రాపకులకు స్వంత ప్రింటింగు శాఖ వున్న సందర్భములోనే పరిశీలించబడతాయి.

కామన్వెల్తుదేశాలనుంచి 10వేల మంది బ్రిటన్‌కు వలస

లండన్, ఏప్రిల్ 8

ఫిబ్రవరి నెలలో కామన్వెల్తు దేశాలనుంచి దాదాపు 10,000లమంది బ్రిటన్‌కు వలస వెళ్ళారు. వారిలో మూడోవంతు పాకిస్తానీలని పార్లమెంటు సభ్యులకు అందజేసిన అధికార నివేదికలో ఉన్నది. పాకిస్తాన్ నుంచి 3,600ల మంది, వెస్టిండీస్ నుంచి 2,700 మంది, భారత దేశం నుంచి 2,880 మంది బ్రిటన్‌కు వలస వెళ్ళారు. ఫిబ్రవరి నెలలో.

గత మూడు సంవత్సరాలలో భారత దేశంనుంచి బ్రిటనుకు వలస వెళ్ళేవారి సంఖ్యకూడా చాలా పెరిగినది. 1960 ఫిబ్రవరిలో 400 మంది, 1960 ఫిబ్రవరిలో 1,220 మంది భారతీయులు వలసవెళ్ళారు.

.....

మూడవశక్తిగా ఐక్యయూరోపు

రూపొందించ దలవడం ప్రమాదకరమని నాటో కార్యదర్శి

మిలాన్, ఏప్రిల్ 8

యునైటెడ్ స్టేట్సు మరియు సోవియటు యూనియన్‌లమధ్య మూడవ శక్తిగా ఐక్య యూరోపును సిద్ధము చేయాలనే ఆలోచన ప్రమాదకరమైనదని నాటో ప్రధాన కార్యదర్శి దిర్క్‌స్టిక్కర్ మొన్నరాత్రితెలిపారు

ఇక్కడి అంతర్జాతీయ రాజకీయ పరిశీలనా సంస్థలో ప్రసంగిస్తూ స్టిక్కర్ బ్రిటన్ లేకుండా యూరోపు నంలీనీకరణ ఉపాంపరానిదయితే నాటో రాజ్యాలు తమ పరిధుల పరిమితం దేనుకొని లాభంలేదని అభిప్రాయ పడినారు.

స్వేచ్ఛ శాంతివలెనే అవిభాజ్యమయినదని అట్లాంటిక్ మహాసముద్రం లక్ష్యతను పరిపోషించడానికే గాని విభజించడానికి కాదని వీరు అన్నారు.

.....

270 వేల టన్నుల ఆస్ట్రేలియా గోధుమ

కొనుటకు భారత-ఆస్ట్రేలియాల మధ్య ఒడంబడిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

270 వేల టన్నుల ఆస్ట్రేలియా గోధుమ భారతదేశము కొనుటకు భారత ప్రభుత్వంఆస్ట్రేలియాగోధుమ బోర్డు మధ్య ఒడంబడిక కుదిరింది

భారతదేశం వాణిజ్యరీత్యా ఖరీదు చేయు గోధుమలో 270 వేల టన్నులు ఒక భాగమని అధికారరీత్యా వెల్వడిన ప్రకటనలోవుంది.

హిందూస్తాన్ నౌకా నిర్మాణ కేంద్రంనిర్మించిన "విశ్వమాయ"

ఒక కార్మికునిచే జల ప్రవేశ ఉత్సవం

విశాఖపట్టణం, ఏప్రిల్ 8

విశాఖపట్టణంలోని హిందూస్తాన్ నౌకా నిర్మాణ కేంద్రంలో నిర్మించిన 12 800 టన్నుల "విశ్వమాయ" అను నౌకను నౌకా కేంద్రం ప్లంబింగ్ శాఖకు చెందిన ఒక కార్మికునిచే మొన్న జలప్రవేశం చేయించారు.

హిందూస్తాన్ నౌకా నిర్మాణ కేంద్రంలో "విశ్వమాయ"తోకలిపి ఇంతవరకు 86 నౌకలు నిర్మించబడినవి.

ప్రస్తుతం యింకా 8 నౌకలు నిర్మించబడుచున్నవని మరో 9 నౌకల నిర్మాణానికి ఆర్డర్లున్నాయని నౌకా నిర్మాణ కేంద్ర డైరెక్టర్ "విశ్వమాయ" జల ప్రవేశ ఉత్సవ సందర్భముగా తెలిపారు.

భూగర్భంలో చమురు కనుక్కొనేటందుకు మొక్కలు ఉపయోగం

మాస్కో ఏప్రిల్ 8

పురాతన అండాలు, పుప్పొడి సహాయంతో కొండలలో ఎక్కడెక్కడ నూనె దాగి ఉన్నదో కనిపెడుతున్నారు. శిలా రూపంగా మారిపోయిన గ్రుడ్లు, పుప్పొడి పరిశోధనల వల్ల ప్రపంచ యుద్ధం ముందలి చమురు పరిశోధనలలో పరిశోధకులు ఉపయోగిస్తున్నారని అమెరికాలో మిషిగన్ స్టేట్ యూనివర్సిటీ భూగర్భ శాస్త్రి చార్యుడు డాక్టరు ఆరిల్ టి. క్రాస్ అన్నారు.

నూనె నీరు మూలముగా విస్తరింపబడినతః మొక్కల సూక్ష్మజీవ కణాలను, భూగర్భ సైనర్గిక స్వరూపం తిరిగి రూపొందింపి పురాతన సముద్రాల విస్తీర్ణం నిర్ణయించటానికి, విజ్ఞాన శాస్త్రవేత్తలు వినియోగిస్తున్నారు. ఈ పునర్నిర్మాణాల మూలముగా చమురు ఎక్కడెక్కడ ఉన్నదీ ఎంతవరకు విస్తరించిందీ భూగర్భ శాస్త్రవేత్తలు కనిపెట్ట వీలవుతుంది.

ఇంచుమించు శిలలుగా మారిన అండాలు, పుప్పొడి అపరిమితంగా దొరకటంచేత ఆయిల్ కంపెనీలు ఈ విధానాన్ని ఆమోదిస్తున్నవి. పెద్ద పెంకులతో పోల్చిచూస్తే ఇవి చాల చిన్నవి. కనుక ఇవి శతాబ్దాల తరబడి రక్షింపబడినవని డాక్టరు ఆరిల్ చెప్పారు.

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారంలో ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

దుర్గాపూర్ ఉక్కుకర్మాగారంలో 1962 ఏప్రిల్ 2 వ తేదీ సోమవారం నాడు రెండు ప్లాంటు ఫర్నేసులలో మొత్తం 2729 మెట్రిక్ టన్నుల ఇనుము ఉత్పత్తి అయ్యింది ఈఫర్నేసుల మామూలు ఉత్పత్తి శక్తి 2,250 మెట్రిక్ టన్నులు మాత్రమే. గతంలో ఈ ఫర్నేసులలో అత్యధిక ఉత్పత్తిజరిగింది 1960 సెప్టెంబరు 30 వ తేదీన. ఆనాడు 2,694 మెట్రిక్ టన్నుల ఇనుము ఉత్పత్తి అయింది.

రోలింగ్ మిల్లులలో 1962 మార్చి 26, సోమవారంనాడు మొత్తం 24 గంటలలో 2,494 మెట్రిక్ టన్నుల ఇనుప దుంగలు, 2,0 కి మెట్రిక్ టన్నుల ఇనుప కడ్డీలు తయారు అయ్యాయి.

మార్చినెలలో 88,699 మెట్రిక్ టన్నుల దుక్కు ఇనుము, 52,408 మెట్రిక్ టన్నుల ముద్ద ఉక్కు, 42,547 మెట్రిక్ టన్నుల అమ్మకానికి సిద్ధపరచిన ఉక్కుఉత్పత్తి అయ్యాయి.

స్కూళ్ళ టి.సి.ల పద్ధతిలో మార్పు

హైద్రాబాదు, ఏప్రిల్ 8

నకల సర్టిఫికెట్లు తయారుచేసి మోసగించుటకవకాశము లేకుండా చేయుటకై విద్యా సంస్థల అధికారులుపాఠశాలలవిద్యార్థులకుసరఫరాచేసేటాన్స్ ఫర్ సర్టిఫికెట్ల (టి.సి.లు) పద్ధతినిసవరించుటకు నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

వరుసవారి సంఖ్యగల హైబ్రిడ్ కౌంటర్ ఫైల్సు కూడిపున్న వందఫారాలు గల టాన్సఫర్ సర్టిఫికెటు పుస్తకాలను తయారు చేయించ వలసిందనీ ప్రింటింగు స్టేషనరీశాఖ డైరెక్టరుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ సర్టిఫికెట్టు పుస్తకాలు కాలేజీలన్నిటా పాఠశాలలకుజిల్లావిద్యాశాఖాధికారుల ద్వారాను, కాలేజీలన్నిటపాఠశాలలకు కాలేజీ పాఠశాలల ఇన్స్పెక్టరేట్ ద్వారా ఆయా సంస్థ అధికారులువంపిన యిండెంట్ల దృష్ట్యా సరఫరా చేయబడతాయి.

తణుకులో అగ్ని నిర్వాపక కేంద్రం

తాడేపల్లిగూడెం ఏప్రిల్ 8

ఇక్కడికి 12 మైళ్ళ దూరములో వున్న తణుకులో నెలకొల్పబడ్డ అగ్ని నిర్వాపక కేంద్రానికి యిటీవల ప్రారంభోత్సవము జరిగింది.

జిల్లాలో మున్సిపల్ ప్రాంతాలుగా పేర్కొనబడే ఏలూరు, తాడేపల్లిగూడెం, భీమవరం, పాలకొల్లు, నర్సాపురంలలో అగ్ని నిర్వాపక కేంద్రాలు పనిచేస్తున్నాయి.

మరో 50 వేల టన్నుల ఇండియా చక్కెర

అమెరికా ప్రత్తి గోధుమకు మారుగా పప్పుయి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

అమెరికా గోధుమ మరియు ప్రత్తికి మారుగా భారతదేశం 50 వేల టన్నుల చక్కెరను ఎగుమతి చేస్తున్నది.

1962 జూన్‌లోగా ఈ చక్కెరను యునైటెడ్ స్టేట్సుకు తేర్పడానికి కేంద్ర ఆహార మంత్రాంగం తగు ఏర్పాట్లు చేస్తున్నది.

భారతదేశం అమెరికా నుండి 85 వేల తేళ్ల ప్రత్తిని దిగుమతి చేసుకుంటున్నది. గోధుమ లక్షటన్నులు దిగుమతి చేసుకుంటుంది.

...—

భారత సరిహద్దు గ్రామంపై పాకిస్తానీయుల దాడి

ఫజిల్కా, ఏప్రిల్ 8

8 మంది పాకిస్తానీ సాయుధ జాతీయులు భారత సరిహద్దు గ్రామం సిరియన్ వాలీలో గత బుధవారం రాత్రి ప్రవేశించి కొంతఆస్తినిదోచుకొని తిరిగి పాక్ సరిహద్దులోకి పారారయ్యారు.

పాకిస్తానీయులు దోపిడికి ముందు 15 సార్లు తుపాకులుపేల్చారు. తత్ఫలితంగా ఒకరు గాయపడ్డారు కూడ. దాదాపు 15 వేల విలువగల ఆస్తిని దోచుకొనుటేగాక రెండు ఒంటెలను తరలించుక వెళ్ళారట.

విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణ

హైద్రాబాద్, ఏప్రిల్ 8

కరీంనగర్ జిల్లా కరీంనగర్ తాలూకాలోని వల్లంపాడు గ్రామంలో 16 వ్యవసాయావసరాలకు విద్యుత్తు సరఫరాకై రూ. 64,980లను కేటాయించారు.

వరంగల్ జిల్లా మహబూబాబాదు తాలూకా నీరుల్ గ్రామంలో 20 వీధి దీపాలకు 84 గృహావసరాలకు, 11 వ్యవసాయావసరాలకు విద్యుత్ సరఫరాకై 49,400 లను కేటాయించారు.

కరీంనగర్ జిల్లా కరీంనగర్ తాలూకాలోని వాదర గ్రామంలో 6 వ్యవసాయావసరాలకు విద్యుచ్ఛక్తి సరఫరాకై ఆమోదించి అందుకై రూ. 8,680లను కేటాయించారు.

భారత వైమానిక దళంలో ఎయిర్ మెన్, ఎయిర్ క్రాఫ్ట్ అప్రెంటిస్‌లనుగా అభ్యర్థులను ఎన్నుకొనడానికి ఏప్రిల్ 21 వ తేదీన విజయవాడ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజి ఆఫీసులో ఉదయం -80 గంటలకు తాంబరంలోని ఎయిర్ ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసరు పరీక్షలను నిర్వహిస్తారు.

ఇదే ఎసో—పెట్రోలియం శక్తియొక్క క్రొత్త చిహ్నము!

Esso

రవాణా వాహనములకు

ఎక్కువ మంచి సేవకు మరియు చాల సౌఖ్యమైన మోటారు ప్రయాణమునకు దేశమంతటా 1,400 ఎసో స్టేషన్లు. కార్లు, లారీలు, రైళ్లు, ఓడలు మరియు విమానములకు ప్రపంచములోకెల్ల అత్యుత్తమమైన ఫ్యూయల్స్ మరియు ల్యూబ్రికన్ట్స్—ఆధునికమైన రోడ్లకు అస్ఫాల్ట్.

ఎసో-పరిశోధన పెట్రోలియంతో అద్భుతాలను చేస్తోంది!

ఎసో స్టాండర్ ఈస్టర్న్, ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు. ఎస్. ఎ. లో స్థాపించబడినది)

ప్రాంతీయ సంగీత నాటక పోటీలు

గుంటూరులో నిర్వహణ

గుంటూరు, ఏప్రిల్ 8

ప్రాంతీయ సంగీత నాటక పోటీలలో గుంటూరు జిల్లాకు ప్రథమబహుమతి లభించింది. ఈ నెలలో హైదరాబాదులో రాష్ట్రస్థాయిలోనిర్వహించబడేపంగీతనాటకపోటీలలో గుంటూరు జిల్లా పాల్గొనటానికి పైపోటీ ఫలితాలు దోహదం చేశాయి.

ప్రాంతీయ సంగీత నాటక పోటీ కార్యక్రమానికి గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ శ్రావణ్‌కుమార్ అధ్యక్షత వహిస్తూ పీటలో కాలేజీ హైస్కూలు విద్యార్థులు పాల్గొని తమప్రతిభానంపత్తికి మెరుగులు దిద్దుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రాంతీయ నాటక పోటీలలో గుంటూరు జిల్లా పరిషత్తు హైస్కూలు (గురజాల) విద్యార్థులు ప్రదర్శించిన "వంటమార్పు" నాటకానికి ప్రథమ బహుమతి కడపజిల్లా పరిషత్తు హైస్కూలు (కమలాపురం) విద్యార్థులు ప్రదర్శించిన 'జీవనకంటులు' అనేసాంఘిక నాటకానికి రెండవ బహుమతి, పాటలపోటీలో పట్టాభిపురం హైస్కూలుకు ప్రథమ బహుమతి లభించాయి.

గుంటూరు జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి శ్రీ జి. నరసింహమూర్తి వందన సమర్పణతో పోటీల కార్యక్రమం ముగిసింది. (ఎ ఎన్ ఎస్)

సిద్దిపేట బేసిక్ ట్రయినింగు స్కూలు హాస్టలు ఎన్నికలు

సిద్దిపేట, ఏప్రిల్ 8

హాస్టల్ వార్డన్ శ్రీ సుబ్బారావు అధ్యక్షతన ట్రెయినింగు ఉపాధ్యాయ విద్యార్థులు ఈనెల 1 వ తేదీ మధ్యాహ్నము సమావేశమై ఏప్రిల్ మాసాంతర స్థాయి సభ్యత్వానికి దిగువ సభ్యులతో కూడిన మాతన మంత్రివర్గమును ఎన్నుకున్నారు.

ప్రధానమంత్రి శ్రీ జి. కొండలరావు, ఆర్థిక శాఖా మంత్రి శ్రీ సి. ధర్మారెడ్డి, ఆహారశాఖా మంత్రి శ్రీ హాబ్దుల్ ఖదీర్, భోజనవసతి (బోర్డింగు) శాఖామంత్రి శ్రీ వి. మల్లయ్య, భద్రపరచు (లాడ్జింగు) శాఖా మంత్రి శ్రీ ఇ. కాలయ్య, ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ ఖాజా మొహినొద్దీన్, వ్యవసాయశాఖామంత్రి శ్రీ యస్. మల్లారెడ్డి, వైజ్ఞానిక శాఖా మంత్రి శ్రీ పి. చక్రపాణి, లైబ్రేరియన్ పరిపాలనా శాఖా మంత్రి శ్రీ యం.డి. గయాసుద్దీన్.

పరిశీలనా సభ్యులు: శ్రీయుతులు నరసింహరాజు, యస్. శ్యామరాజు, యం.డి. మజీర్, జి. లచ్చయ్య.

హైదరాబాద్ పిలుపు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ని సంప్రదించండి:

గుండెజబ్బు, నరముల బలహీనత, జీర్ణవ్యాధులు, నెత్తురు రెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, బోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సినస్ మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు-

హైదరాబాదు నందు ప్రతి నెల 11 తేది.

ఉ॥ 10 నుండి సా॥ 6-00 వరకు.

షాజ్‌మహాల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 3840)

పై సమయముల గమనించి వారి సలహాపొందండి.

నిర్ణీతకాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA Pharmacy, Jullundur City (India)

ఏప్రిల్ 9, 10, 11 12 తేదీలు

సా॥ 2-30 కు

ప్రత్యేక మ్యాట్నీలు

స తి

అనసూయ

తా: ఎన్. టి. రామారావు, అంజలి, జమున, రేలంగి.

కమల్ టాకీస్

చార్‌మినార్

నేటి రేడియో కార్యక్రమాలు

హైదరాబాదు-ఎ

మంగళవారం ఏప్రిల్ 10

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని: రామాయణ కథా కీర్తనలు- 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండిరిలే) 7-30 విజయవాడ వలె, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 సుబద్ధ సంగీత్ 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమ 1-00 సుగం సంగీత్: 1-15 అంబాదాస్ అప్టే: ఖయాల్, 1-30 వార్తగోష్ఠి, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ వి వలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ వి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్య నందిని (విజయవాడ నుండి రిలే), 6-30 నగరవాణి, 7-00 తె-వా, 7-15 మరాటీ శ్రోతలకు, 7-30 ఆటల డైరీ (ఉర్దూ), 7-45 రేడియో వార్తావాహిని, 7-55 విరామసంగీతం 8-00 ప్రసంగము (ఉర్దూ), 8-10 విరామ సంగీతం. 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-25 విరామ సంగీతం. 8-30 ఎం.ఎస్.సుబ్రహ్మణ్యం 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 హిందూస్థానీ సంగీత కచేరి, 11 00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60 12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

ప్రసారము 1 (తరువాయి)

42.02 మీ (7140 కిలోసై)

8-00 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కి లో సై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 ఎమ్.ఎస్. సుబ్రహ్మణ్యం, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-45 రేడియో గోష్ఠి, 7-45 హైదరాబాద్ ఎ వలె, 8-00 లయ చిత్రము: చిత్తూర్ సుబ్రహ్మణ్య పిళ్ళై బృందం, 8-15 హైదరాబాద్ ఎ వలె, 8-15 శాస్త్రీయ సంగీతము, 9-30 రేడియో సంక్షిప్త శబ్ద చిత్రం, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతోదయం, 6-35 భక్తి రంజని 6-55 ప్రసారవిశేషాలు, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 ద్వారం దుర్గా ప్రసాదరావు: వయొలిన్, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

ప్రత్యేక ప్రసారము

9-15 ఆంగ్లంలో, 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం (హైద్రాబాదునుండి రిలే), 1-00 పేరంటం, స్త్రీలకు 1-30 సుబద్ధసంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్య నందిని, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాదునుండిరిలే), 8-00 ద్వారం దుర్గాప్రసాదరావు వయొలిన్. 8-30 ఉభయ కుశలోపరి- శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-45 ఫిల్మ్ సంగీతం, 9-00 ఆం-వా, 9-15 ఎమ్.ఎస్.సుబ్బులక్ష్మి. 9-30 రేడియో సంక్షిప్త శబ్ద చిత్రం (హైదరాబాద్ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

...—

ఉద్యోగుల ప్రభుత్వ భీమాపథకం

హైదరాబాదు, ఏప్రిల్ 8

ఉద్యోగులప్రభుత్వ భీమా పథకం క్రింద గత ఫిబ్రవరిలో, భీమా చేసిన 6424 మందికి ఉద్యోగ సర్వవాణ సందర్భంలో గాయాలు తగిలినందుకు పరిహారంగా రూ. 10,44,-8-0 ల మొత్తం చెల్లించారు. ఈ నెలలో అస్వస్థుల సౌకర్యం కొరకు 6,193 క్లెయిములు రాగా రూ. 74,688-08 లు చెల్లించడం జరిగింది. భీమాచేసిన 158 మంది మహిళా కార్మికులనుంచి ప్రసూతి సౌకర్యం నిమిత్తం క్లెయిములు రాగా వారికి రూ. 8,487-06 ల మొత్తం చెల్లించారు. భీమాచేసిన 768 మందిని చికిత్స కొరకు ఆసుపత్రులలో చేర్చుకున్నారు.

అమెరికా సంచరించడం

ఆనందం కలిగించిందని శివాజి గణేశన్ ప్రకటన

వాషింగ్‌టన్, ఏప్రిల్ 8

ప్రఖ్యాత సినిమా నటుడు శివాజి గణేశన్ బుధవారం నాడు సాయంత్రం న్యూయార్కు బిడిల్ వైల్డు విమానాశ్రయంలో దిగినప్పుడు అమెరికా పర్యటనకి రావటం ఆనందంగా ఉన్నది అని పత్రికలవారితో అన్నారు.

శ్రీ గణేశన్ ఆ విమానాశ్రయములో కొలది గంటలు గడిపి అట్లాంటా వాషింగ్‌టన్ జాతీయవిమానాశ్రయానికి బయలుదేరారు.

"నా అమెరికా పర్యటనలో అమెరికన్ సాంస్కృతిక కళారంగాలను గురించి ప్రత్యక్షంగా తెలుసుకోటానికి. భారత కళా రంగాన్ని గురించి కొంతవరకు అమెరికన్లకు పరిచయం చేయటానికి అవకాశముంటుందనుకుంటున్నాను" అన్నారాయన.

తన అభిమాన అభినేత్రి యెవరని పత్రికలవారు అడిగిన దానికి శ్రీగణేశన్ "ఎలిజబెత్ టేలర్" అన్నారు.

విదేశాంగ శాఖ సాంస్కృతిక వినిమయ కార్యక్రమంక్రింద తొలిసారిగా అమెరికా సందర్శిస్తున్న శ్రీ గణేశన్ రెండు మాసాలు అమెరికాలో గడుపుతారు. ఈయన అమెరికాలో చలనచిత్ర పరిశ్రమ కేంద్రాలను, నాటక కళా కేంద్రాలను చూస్తారు యింకా ఆయన అనేక యూనివర్సిటీలు, సాంఘిక సంక్షేమ కేంద్రాలు సందర్శిస్తారు

మద్రాసు వాస్తవ్యులు శ్రీ వి. ఇ. చెట్టి, పెవాగువారి శ్రీ ఆర్. ఆరిఫ్ అనే ఇద్దరు స్నేహితులు కూడా శ్రీ గణేశన్‌తో ఉన్నారు.

శ్రీ కృష్ణస్వామి అనే మరొక మిత్రుడు కూడా ఈ యాత్రలో శ్రీ గణేశనుతోఉంది. ఆయన యాత్రా విశేషాల ఫిలిం తీస్తారు.

...—

పాక్‌లో పార్లమెంటరీ ప్రభుత్వ పునస్థాపన

రక్తపాతంతో కూడిన విప్లవానికి దారితీస్తుందట

రావల్పిండి, ఏప్రిల్ 8

పాక్‌లో పార్లమెంటరీ ప్రభుత్వాన్ని తిరిగి స్థాపించినతో 6 మాసాలలో రక్తపాతముతో కూడిన గొప్ప విప్లవము ప్రభుత్వాన్ని స్వాధీనపరచుకుంటుందని పాక్ ప్రెసిడెంటు జనరల్ అయూబ్‌ఖాన్ అన్నాడు.

అయూబ్‌ఖాన్ నర్ గోధాలో ఒక సమావేశమందు ప్రసంగిస్తూ "నేను జరిపిన విప్లవము రక్తపాతము లేనిది. కాని పార్లమెంటరీ ప్రభుత్వాన్ని యేర్పాటు చేసిన జరుగు విప్లవము రక్త పాతముతో కూడుకొనియుంటుంది" అన్నాడు.

పాకిస్తాన్‌లో పార్లమెంటరీ ప్రభుత్వము విఫలమైంది కనుక తిరిగి దానిని అప్పుడే స్థాపించుట శ్రేయస్కరం కాదన్నాడు.

రాజకీయ పార్టీలు లేకుండానే ప్రభుత్వము కొనసాగాలి. ఒకవేళ పార్లమెంటులో అవసరమని భావిస్తే పార్లమెంటు డిక్రీద్వారా పార్టీలనను మించాలి. కాని అవికూడా 2 లేక 3 కు మించకూడదు అన్నాడు అయూబ్.

అంతకుముందు బహిరంగసమావేశములో మాట్లాడుచు రాజకీయపార్టీలు దేశాన్ని కల్లోలము పాలు చేస్తాయన్నాడు. ఈ పరిస్థితిలో ప్రెసిడెంటు పాలన పద్ధతి ప్రభుత్వమే పాకిస్తాన్‌కు తగినదన్నారు.

భారతదేశములో కాంగ్రెసు మెజార్టీని కలిగియున్నా ప్రభుత్వము క్రమముగా సాగుటలేదన్నాడు.

తనకు రాజనవాలను యిష్టంలేదని ప్రజలతో పరిపాలనలో భాగస్వామిగా నుండునట్లు రాజ్యాంగము రూపొందించబడిందని ఆయన అన్నాడు.

నిరాయుధీకరణ ప్రయత్నంలో మరికొంత విజయం

కొలదిరోజుల్లో లభించగలదని మీనన్ ఆశాభావం

బొంబాయి, ఏప్రిల్ 8

అగ్రరాజ్యాల మధ్య చర్చలవల్ల వచ్చే కొద్దివారాలలో సంపూర్ణ నిరాయుధీకరణ ప్రయత్నంలో మరికొంత విజయము లభించగలదన్న ఆశాభావాన్ని రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రకటించారు.

బొంబాయి ఉత్తర విభాగ కలివారిని ఏర్ ఇండియా ఇంటర్నేషనల్ కార్మికులు దగ్గర ఏర్పాటు చేయబడిన సన్మాన సభలో శ్రీ మీనన్ ప్రసంగిస్తూ కొద్దికాలంలో ప్రపంచంలో నిరాయుధీకరణ సాధ్యం కాకున్న మానవాళి భారీయెత్తున నష్టపడాల్సి వస్తుందని అన్నారు.

అగ్రరాజ్యాలు మారణాయుధాలనుకలిగియున్నవి వాటియందేదైనా మానవాళిని నాశమొందించగలదు కనుక ప్రపంచానికి గొప్పప్రమాద పరిస్థితియున్నది. అగ్రరాజ్యాలకు వివేకంకలిగి కొద్దిరోజులలో నిరాయుధీకరణ విషయమై యింకా అభివృద్ధి జరుగగలదని మీనన్ ఆశించారు.

నగర వార్తలు

గోవర్ధన కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటి

బాగ్లింగంపల్లిలోని గోవర్ధన కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటి యొక్క మొదటి జనరల్ బాడి సమావేశము 1-4-62 ఉదయము గంటలు 9-30 లకు జరిగినది. శ్రీ పాలవర్తి వెంకటశాస్త్రి, బి. కాం. అధ్యక్షులుగాను, శ్రీ పి. ఆంజనేయులు, మరియు శ్రీ విశ్వనాథంగార్లు కార్యదర్శి, కోశాధ్యక్షులుగాను ఎన్నుకోబడిరి.

రెడ్‌హిల్స్‌లో గాంధీ అధ్యయన మండలి స్థాపన

"శుభకృతుసంవత్సరప్రారంభమున రెడ్‌హిల్స్ భవనములో నూతనగాంధీ అధ్యయన మండలి స్థాపించ బడినది. పెక్కుమంది యువకులు సభలోపాల్గొనిరి.

ఈ అధ్యయన మండలికి శ్రీ కస్తూరి శివప్రసాదరావు అడ్వొకేటు అధ్యక్షులుగాను, శ్రీ నౌడూరి కిశాల సుందరం బి. ఏ. బి. ఎడ్ ఉపాధ్యక్షులుగాను, శ్రీ దామా వెంకయ్యగారు బి. యి. కార్యదర్శిగాను ఎన్నుకొనబడిరి.

ఈ మండలి కార్యనిర్వాహకులుగా శ్రీయుతులు జి. నర్సింహము అడ్వొకేటు, శ్రీ పి. గోపాలకృష్ణ బి. ఎస్. సి. శ్రీ కె. మల్లపరాజు బి కాం, శ్రీ జి. వి. సుబ్రహ్మణ్యం, శ్రీ కె. శ్రీరామూర్తి, శ్రీ కె. భీమశంకరశాస్త్రి మరియు శ్రీ కస్తూరి జగన్నాథరావుగార్లు ఎన్నుకొనబడిరి.

గాంధీ మహాత్ముని సూత్రములను వరించి అవగాహన చేసుకొని తత్వవిచార ప్రసంగ ప్రచారములు జరిపి దేశాభ్యుదయమునకై సౌభాగ్యమైన సమితిని నిర్మించుటయే, యీ మండలి యొక్క ముఖ్యోద్దేశము.

గాంధీ అధ్యయన మండలి సభ్యులుగా పదునెనిమిది సంవత్సరములు వయస్సుగల స్త్రీ పురుషులందరును చేరవచ్చును. ఇందుకు ప్రవేశ రుసుము లేదు.

గాంధీ స్మారక నిధి ఆంధ్ర శాఖ తత్వ ప్రచార కేంద్రము యొక్క గ్రంథాలయము ఈ మండలికి చేదోడుగా నుండగలదు.

జిన్నారం సమీపంలో ప్రయాణీకులకు దొంగలకు ఘర్షణ

ఒక దొంగ మరణించిన వైనం

జిన్నారం, ఏప్రిల్ 8

జిన్నారం మరియు లొంతపల్లి అడవిమధ్యలో గతనెల 31 న రాత్రి సుమారు 9 గంటలకు లొంతపల్లిజాతరకు రుద్రారం గ్రామము (కాశీ సంగారెడ్డి) వారు రెండుబండ్లపై వెళ్లుచుండగా జిన్నారం సమీపమున అడవిలో గరిబు చెర్వు గండివద్ద 4,5 గురు దొంగలువచ్చి బండ్లపై దాడి చేయగా బండ్ల వాండ్లకు ఇరువురికి, స్త్రీలకు గాయాలుతగిలినవి బండ్లవారికిదొంగలకు జరిగిన ఘర్షణలో ఒకదొంగ మరణించినాడు. తరువాత నర్సాపూర్ పోలీసు సర్కిల్ ఇనస్పెక్టర్ మొదలగు వారు వచ్చి పంచనామా చేసుకున్నారు. కాని ఆ చనిపోయిన వ్యక్తి ఆచూకీ తెలియలేదు. ఈ విషయంలో పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

సింహళంలో గొలుసు పత్రికల వ్యాపారం

భగ్నంచేయడానికి కొత్తబిల్లు

కొలంబో, ఏప్రిల్ 8

సింహళంలో పత్రికల గొలుసువ్యాపారాన్ని భగ్నంచేయ నిర్దేశించిన ప్రభుత్వ వార్గవకొత్తబిల్లుదృష్ట్యా దేశములోని 2 పెద్ద పత్రికా సంస్థలు తమ పేర్లను ప్రజలకు విక్రయించబోయాయిచాయని తెలుస్తున్నది సింహళ ప్రభుత్వం 1960లో చేసిన ఒక ప్రకటనలో అసోసియేటెడ్ ప్రెస్, సిలన్ లిమిటెడ్ సంస్థలను స్వాధీనముచేసుకొని నాటి నిర్వహణ బాధ్యతను పబ్లిక్ కార్పొరేషన్‌లకు యివ్వ సంకల్పించినట్లు పేర్కొన బడినది.

ఇప్పుడు పై రెండు సంస్థలను తైవ సంచేసుకొనినాటినిర్వహించేబాధ్యత పైనవేసుకొనకుండా గొలుసు కట్టు (గుత్తదారి) విధానాన్ని నిరోధించే వుద్దేశంతోనే ప్రభుత్వ మిచర్య తీసుకొంటున్నది.

బిర్లాకంపెనీ శత సంవత్సర ఉత్సవం

ముఖ్యమంత్రి శ్రీ బి.సి. రాయ్ జోహారు

కలకత్తా, ఏప్రిల్ 8

దేశాభివృద్ధికి దోహదము చేసిన బిర్లావారికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ నిన్న జోహార్లు అర్పించారు.

భారతీయులు గొప్ప పరిశ్రమలను నిర్వహించుటకు అవకాశాలని బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో భావించినట్టి వారు భారతీయులు అర్హులని గుర్తించునట్లు బిర్లావారు చేశారని ఆయన అన్నారు.

బిర్లాకంపెనీ శత సంవత్సర ఉత్సవాల సందర్భంగా శ్రీ బి.సి. రాయ్ ప్రధాన అతిథిగా హాజరయినారు.

మధుర్ గ్రామ హత్య సందర్భంగా ఒకవ్యక్తి అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 8

మెదక్ జిల్లా జహీరాబాద్ తాలూకా మధుర్ గ్రామములో గత ఫిబ్రవరిలో జరిగిన హత్య సందర్భముగా పోలీసు గాలించుచున్నవ్యక్తి హమీద్ ఖాన్‌ను నగరపోలీస్ నేరశాఖ మొన్న అరెస్టు చేసింది.

హమీద్ ఖాన్ మరికొందరు కలసి అగ్రం అను వ్యక్తిని చివాన సందర్భముగా గొడ్డళ్ళతో నరికి చంపారు. హత్యానంతరం హమీద్ ఖాన్ పోలీసులకు దొరకకుండా పరారయి నగరములో తలదాచుకున్నాడు. మిగతా వారిని అరెస్టు చేయు ప్రయత్నాలు కొనసాగుచునే యున్నవి.

హమాలీలు-రోజుకూలీల స్థితిగతుల పరిశీలక సంఘం

హైద్రాబాదు, ఏప్రిల్ 8

హమాలీలు, రోజుకూలీల స్థితిగతులను పరిశీలించి తగుసూచనలు చేయుటకై రాష్ట్ర ప్రభుత్వం రీజినల్ ప్రావిడెంటుఫండు కమీషనర్ అధ్యక్షతన ఒక త్రిసభ్యసంఘాన్ని నియమించింది. ఈ సంఘంలో యీ క్రిందివారు సభ్యులుగా నియమితులయినారు.

శ్రీయుతులు శ్రీధర్ నాయక్ (యజమానుల ప్రతినిధి) ఐ ఎన్.టి.యు సి. రాష్ట్రశాఖ అధ్యక్షులు వేదుల జగన్నాథరావు (రాష్ట్ర ఉద్యోగుల ప్రతినిధి) ఈ సంఘ సభ్యులు అందచేసే నివేదికపై ప్రభుత్వం ఒక బిల్లును యాపించగలదనిభావించబడుచున్నది.

ఆంధ్రా ఎక్సైజు అధికారుల సభ

గుంటూరులో

గుంటూరు, ఏప్రిల్ 8

మద్యనిషేధశాఖలో పనిచేసే సిబ్బంది యెదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను సర్దుబాటుచేయుటకై ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని ప్రస్తుతము ఈశాఖలో వివిధ హోదాలలో పనిచేస్తున్న ఉద్యోగుల జీతాల తేడాలను తొలగించాలని రాష్ట్ర అబ్కారీ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ ఆర్. శేషగిరిరావు (వరంగల్) రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

స్థానిక రెడ్‌క్రాస్ సంస్థ భవనము ఈనెల 6 న జరిగిన ఆంధ్రప్రాంతానికి చెందిన మద్యనిషేధం, అబ్కారీ శాఖాధికారుల మహాసభను శ్రీ ఆర్. శేషగిరిరావు ప్రారంభించారు. ఆంధ్రప్రాంతానికి చెందిన 11 జిల్లాల మంచి మద్యనిషేధశాఖకు సంబంధించిన అధికారులు, ఉద్యోగులు ప్రతినిధులుగా సభకు హాజరయినారు.

శ్రీ శేషగిరిరావు తమ ప్రసంగములో ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాలకుచెందిన ప్రభుత్వాధికారులు కార్యాలయాలలో పనిచేయు సిబ్బంది ఐక్యతను పాటించాలని తమ యిబ్బందులను పరిష్కరించుకొనుటకై క్రమబద్ధంగా వ్యవహరించాలని హితవు చెప్పారు. ఈ సందర్భంలో ఒకరిభావాల నొకరు అర్థంచేసుకొనుటకు రాష్ట్రస్థాయిలో సభను జరుపటంఅవసరమని సూచిస్తూ ఇది సమస్యలు పరిష్కారం కావడానికి దోహదం చేయగలదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు. గుంటూరుజిల్లా మద్యనిషేధ శాఖాధికారి శ్రీ ఎస్. సుబ్బారావు అధ్యక్షత వహిస్తూ ఉమ్మడిమద్రాసు రాష్ట్రంలో అబ్కారీశాఖాధికారులసంఘం లోగడ యేర్పాటుచేయబడిందని దానిని పునరుద్ధరించి దాని ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్‌లోని అబ్కారీ మద్యనిషేధశాఖకు చెందిన అధికారులు ఉద్యోగులు సమావేశమై జీతాల స్కేళ్ళు, సర్వీసు నిబంధనలు తదితర సమస్యల గురించి సమాలోచనలు జరపటంవలన ప్రయోజనం ఉండగలదని విశ్వసిస్తున్నామని అన్నారు. స్థిరప్రొహిబిషన్ స్థాయిలో ప్రొహిబిషన్ స్టేషన్‌లలో పనిచేయు సిబ్బందిసంఖ్య పెంచాలనీ, డిప్యూటి ప్రొహిబిషన్ అధికారులను నియమించి అదనపు ప్రొహిబిషన్ స్టేషన్‌లను యేర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ సభలో తీర్మానంచేయబడినది సంఘ నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

...—

అల్జీరియా తాత్కాలిక పాలకవర్గం

అల్జెర్ రెహమాన్ ఫేర్స్ నాయకత్వాన అధికార స్వీకారం

రోఛక్ నాయిర్, అల్జీరియా ఏప్రిల్ 8

అల్జీరియా తాత్కాలిక పాలకవర్గం అల్జెర్ రెహమాన్ ఫేర్స్ నాయకత్వాన నిన్న ఉదయం ఇచట అధికారాన్ని స్వీకరించింది

అల్జీరియా ప్రజలుతమప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకునేంతవరకు 12 గురితో కూడిన యీ పాలకవర్గం ఫ్రెంచి కమిషనర్ అల్జీరియాను పాలించుటలో సహాయ పడుతుంది. ఈ వేసవి అంతం వరకు అల్జీరియా ప్రజల స్వీయనిర్ణయ రెఫరెండం జరుగగలదని భావించబడుచున్నది. పాలకవర్గంలో 9 గురుముస్లిములు ముగ్గురు యూరోపియన్లు ఉన్నారు.

జిల్లాపరిషత్తు హైస్కూలు వార్షికోత్సవం

నవాబుపేటలో

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 8

నవాబుపేటలోని జిల్లా పరిషత్తు హైస్కూలు వార్షికోత్సవం గత నెల 28 న మహబూబ్‌నగర్ జిల్లా పౌరసంబంధాల శాఖాధికారి శ్రీ కోవి రామారావు అధ్యక్షతన జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాజారావు సంస్థ వార్షిక నివేదికను సమర్పించారు. జిల్లాపరిషత్తు డిప్యూటి సెక్రటరి శ్రీ వెంకటేశ్వర్లు సభలో ప్రసంగించారు.

వార్షికోత్సవ సందర్భంలో నిర్వహించబడిన వివిధ పోటీలందు పాల్గొని గెలుపొందిన స్కూలు విద్యార్థినీ విద్యార్థులకు కార్యక్రమ అధ్యక్షులు శ్రీ కోవి రామారావు బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థుల చే సాంస్కృతికప్రదర్శనాలు నిర్వహించడ్డఅనంతరంఆహూతులకుఅల్పాహారం విందు చేయబడినది. వార్షికోత్సవానికి హాజరయిన ప్రముఖులలో శ్రీ పట్టన్న ఉన్నారు.

.....

మహబూబ్‌నగర్ జిల్లా స్థానికాభివృద్ధి పనుల పురోగతి

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 8

ప్రాథమిక పాఠశాలలనిర్మాణము, గ్రామరోడ్ల నిర్మాణము, మంచినీటి బావుల త్రవ్వకాలకు 60 శాతము గ్రాంటుతో మహబూబ్‌నగర్ జిల్లా స్థానికాభివృద్ధి పనుల పథకం అమలు పరచబడుతుంది.

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు ప్రారంభమగునప్పటికి బావులు, పాఠశాలల భవనాలు కలిపి మొత్తం 17 నిర్మాణ కార్యక్రమాలు సాగుచుండినవి. పరిషత్తు యేర్పాటైన తరువాత 1959-60లో వాన్-జిల్లాకు ప్రాంతాలందు 271 నూతన బావుల పనులు చేపట్టబడినవి. 1959 నుండి 1962వరకు ప్రభుత్వంరు. 8,07,499 ఖర్చుపెట్టింది. ఈ మొత్తంలో 1,91,590 గతసంవత్సరం అక్టోబరు మాసాంతంవరకు స్థానికాభివృద్ధి పనుల పథకాల క్రింద ఖర్చు అయినవి. ప్రజల విరాళంకాక యీ మొత్తం ఖర్చు అయినది జిల్లాపరిషత్తు యేర్పాటుయిన తరువాత మొత్తము 310 పనులు (1959-60 లో మంజూరయిన 22 పనులు కలిపి) చేపట్టి 134 బావులు, 7 పాఠశాల భవనాలు 1961 నవంబరు 31 వరకు పూర్తిచేయబడినవి. అంతేకాకుండా ఆత్మకూరు బ్లాకులో నెల్లికొండనుండి వడ్డారంవరకు ఒకటిన్నర మైళ్ళ రోడ్ నిర్మింపబడింది.

—...

బూర్గుపల్లిలో యువజన మండలి స్థాపన

బూర్గుపల్లి (మెదక్), ఏప్రిల్ 8

గతమాసం 20 వ తేదీన బూర్గుపల్లిలో యువజన మండలి స్థాపించారు. ఈ క్రింది కార్యవర్గము కూడా ఎన్నుకోబడినది:

అధ్యక్షులు సి.ఆర్. వాగారెడ్డి, ఉపాధ్యక్షులు వి. వీరయ్య, కార్యదర్శి బస్వయ్య, సహాయ కార్యదర్శి వి. కిష్టయ్య, కోశాధికారి వి. చంద్రయ్య గుప్త, గేమ్స్‌ఇన్‌ఛార్జి, గ్రంథాలయఇన్‌ఛార్జి, క్లబ్‌ఇన్‌ఛార్జి బి.ఎస్. నారాయణ ముదిరాజు.

కార్యవర్గసభ్యులు: యిలిటం లక్ష్మయ్య, నారాయణ, అర్కెల వెంకయ్య లెంకకయ్య, వి. రామగౌడు, టి. వెంకయ్య, వి. ఆగమయ్య, జి. రాజయ్య, సి హెచ్. రామగౌడు.

భారతదేశపు విద్యుత్ కేంద్రాలకు యంత్రాలు

తెనాలి, ఏప్రిల్ 8

భారత దేశములోని మెట్టూరు టన్నల్ జలవిద్యుత్ కేంద్రానికి 50,000 కిలోవాట్ల హైడ్రోజనరేటర్ నిర్మాణానికి పరికరాలు తయారు అయాయి. ఈ విద్యుత్ కేంద్రం సోవియట్ నిపుణుల సహకారంతో నిర్మించబడుతూంది.

ప్రముఖ డిజైనర్ ఆర్కాడి ఓర్లోవ్, భాక్రానంగల్ విద్యుత్ కేంద్రానికయి 120,000 కిలోవాట్ల హైడ్రోజనరేటర్ (విద్యుత్ ఉత్పాదక యంత్రం) నిర్మాణానికి కూడా సాంకేతిక డిజైన్ పూర్తి అయినదని పత్రికటించారు. ఉష్ణదేశపు వాతావరణంలో నిర్దుష్టంగా పనిచేయగల ఈ రెండు యంత్రాలకూ ఆధునిక సోవియటు ఆటోమేటిక్ కంట్రోలు సౌకర్యాలు అమర్చబడతాయి. (టాస్)

...—

అల్జీరియా ఘర్షణలందు 17గురిమృతి

అల్జియర్స్, ఏప్రిల్ 8

నిన్న అల్జీరియాలో జరిగిన ఘర్షణలకు 12 గురు ముస్లింలతోసహా మొత్తం 17 గురు బలి అయ్యారు. 17 గురు గాయపడ్డారు. ఓ. ఏ. ఎస్. గన్ మెన్లు ఒకరిలో 4 గురు యూరోపియన్‌లను గాయపరచారు.

.....

బ్రిటిష్ వలసలను గూర్చి చర్చించుటకు సమితిఉపసంఘము

లండన్ రాక

లండన్, ఏప్రిల్ 8

సమితిలోని భారత శాశ్వత ప్రతినిధి శ్రీ సి. ఎస్. ఝా నాయకత్వాన నలుగురు సభ్యులతోకూడిన ఉప సంఘం దక్షిణ రోడేషియా, యితర బ్రిటిష్ వలసలను గూర్చి చర్చలు జరిపేందుకై నిన్న యిచటికి వచ్చింది.

ఉప సంఘాన్ని 17 దేశాలసంఘం యేర్పాటు చేసింది. ...—

దేవర్‌కదిర సమితి సమావేశం

స్థాయీ సంఘ సభ్యుల యెన్నిక

దేవర్‌కదిర, ఏప్రిల్ 8

మహబూబ్ నగర్ జిల్లా దేవర్‌కదిర పంచాయత్ సమితి సర్వసభ్య సమావేశం యీనెల 8వ తేదీన జరిగినది. సమావేశానికి సమితి అధ్యక్షుల

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

హైదరాబాదులో

హైదరాబాదు, ఏప్రిల్ 8

ప్రపంచ ఆరోగ్యదినోత్సవ సందర్భంలో నిన్న సాయంత్రం యిక్కడ గాంధీభవన్‌లో జరిగిన బహిరంగసభకు రాష్ట్ర సమాచార వ్యాయశాలల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షత వహించారు. శ్రీ నరసింహారావు తమ అధ్యక్షప్రసంగంలో ప్రకృతిశోభను ప్రపంచ పోకడను తిలకించేదుకు మానవునికి ఉన్న యిచ్చే టప్పుడే భగవంతుడు నేత్రాలను ప్రసాదిస్తాడని, వాటిని దురదృష్ట వశాత్తు కోల్పోయినవారు తన ప్రతి కంటా చీకట్లోనే గడుపుతూ మహా నరకాన్ని అనుభవిస్తున్నట్లేనని యీ దుస్థితి వగవాడికైనా రాకూడదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ డా. గులాంఅహ్మద్, పరోక్షనేత్ర ఆపరేషన్ నూపరించేందుకు డా. పి. శివారెడ్డి హైదరాబాదు మేయర్ శ్రీ ఎ. రామమూర్తినాయుడు ప్రభుత్వ అందుల పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్రీ మహమ్మద్ కూసుఉద్దీన్ తదితరులు ప్రసంగించుటకై తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను గురించి ఉపన్యసించారు.

ఉత్సవ సందర్భంలో నిర్వహించబడ్డ పోటీలలో వాల్గొని గెలుపొందిన వారికి రాష్ట్రమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు బహుమతిప్రదానం చేశారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పురవీధులలో భారీయెత్తున ఊరేగింపు సర్వత్రా చక్షుడినది.

10 వ వారం!

తెమినీ వారి:

ఘరానా

GEMINI'S GHARANA

దర్శకత్వం: ఎస్. ఎస్. వాసన్. సంగీతం: రవి.

తా: రాజేంద్రకుమార్, ఆపావరేఖ్ రాజకుమార్, దేవిక, అగ.

జమ్‌ఖుడ్ - హైదరాబాద్.
రోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30.

మినర్వా- సికింద్రాబాద్
2 ఆటలు: 6-15, 9-30

—మహేశ్వరి కంపెనీ విడుదల.
Screen.

విస్తృత పౌష్టికాహార కార్యక్రమం

[illegible] ప్రగతి [illegible]

హైదరాబాద్, ఏప్రిల్ 8

విస్తృత పౌష్టికాహారకార్యక్రమం క్రింద ఆంధ్రప్రదేశ్‌లో "యునిసెఫ్" సహాయంతో 1960-61 వ సం.లో ఒక పథకాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమాన్ని పరిశీలించి ప్రతి జిల్లాలోనూ ఒక్కొక్క బ్లాకునుండి 10 గ్రామాలను ఎన్నికచేసి, ప్రతి గ్రామంలోనూ 45 మంటికి (20 మంది పాఠశాలకు వెళ్ళని చిన్నపిల్లలు, 15 మంది గర్భిణీ స్త్రీలు, చంటిబిడ్డ తల్లులు) చేపలు, గుడ్లు పంచిపెడ్తారు వీరికి జనవరి నుండి జూన్ వరకు ఆరు నెలల పాటు వారానికి రెండుసార్లుతప్పకుండా ఒక్కొక్క, పిల్లవానికి రెండు ఔన్సుల చొప్పున స్త్రీకి నాలుగు ఔన్సుల చొప్పున చేపలు సరఫరా చేస్తారు.

ఈ పథకం క్రింద 1960-61 వ సంవత్సరంలో విశాఖపట్నంజిల్లా కోటపల్లి, నెల్లూరు జిల్లా తోటపల్లి గూడూరు, నల్గొండజిల్లా భువనగిరి బ్లాకులనూ. 1961-62 వ సం.లో శ్రీకాకుళం జిల్లాగార, గూడూరు గోదావరి జిల్లా పోత్తపేట, గుంటూరు జిల్లా ఈమని, కృష్ణాజిల్లా కొడుమూరు, కడప జిల్లా పోరుమామిళ్ల, నిజామాబాదు జిల్లా బాన్స్‌వాడ మెదక్‌జిల్లా పటంచెరు, వరంగల్ జిల్లా మహబూబాబాద్ బ్లాకులను ఎన్నికచేశారు. 1962-63 వ సం.లో మరో ఎనిమిది బ్లాకులు-పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు, కృష్ణాజిల్లా నూజివీడు, అనంతపురం జిల్లా కొడిగెనహళ్లి, ఖమ్మం జిల్లా కల్లూరు, కరీంనగరంజిల్లా గంగాధర, ఆదిలాబాదు జిల్లా లక్షెట్టిపేట, మహబూబ్‌నగరం జిల్లా పాలకుర్తి, హైదరాబాదు జిల్లా మేడ్చల్-ఈపథకం క్రింద ప్రయోజనంపొందుతాయి.

మత్స్యశాఖ, కొత్తపేట, ఈమని, తోటపల్లి, గూడూరు, కొడుమూరు, పోరుమామిళ్ల, భువనగిరి, బాన్స్‌వాడ మహబూబాబాదు, పటంచెరు బ్లాకులకుచేపలసరఫరాను ఇదివరకే ప్రారంభించింది- కోటపల్లి, గార బ్లాకులకు ఇప్పుడు సరఫరాలను మొదలు పెట్టింది. ఈవిధంగా పథకం మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరంలోని 11 బ్లాకులలోను కార్యకలాపాలువిజయవంతంగా కొనసాగుతున్నవి-

.....

ఉన్నతవిద్యకై డా॥ కె. నర్సింహారెడ్డి ప్రయాణం

హైదరాబాద్, ఏప్రిల్ [illegible]

డా॥ కె. నరసింహారెడ్డి ఎం. బి. బి. ఎస్. (అసిస్టెంటు సర్జన్) ఉన్నత విద్యాభ్యాసమునకు తేది 8-4-62 సోమవారము సాయంత్రం [illegible] మంట్లకు లేగంపేటనుండి విమానంలో ఇంగ్లండుకు వెళ్ళుచున్నారు. వీరు శ్రీ పులిమామిడి రామచంద్రారెడ్డి కుమారులు-శ్రీ అగడంపల్లి నారసింహారెడ్డి అల్లుడు.

విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరీకరణ

హైదరాబాద్, ఏప్రిల్ 8

ఈక్రింది గ్రామాలలో ఆయా పనులకై విద్యుచ్ఛక్తి సరఫరాను, విస్తృతంచేసే ప్రతిపాదనలంగీకరించారు.

ఆదిలాబాదుజిల్లా భావాపూర్ తాలుకా భట్టాపురంలో 14 గృహావసరాలకు, 12 వ్యవసాయావసరాలకు విద్యుచ్ఛక్తి సరఫరాకై రూ 88,720 లను కేటాయించారు.

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ తాలుకాగోపాల్‌పూర్‌లో 19 వ్యవసాయావసరాలకు, ఒక పారిశ్రామిక సంస్థకు విద్యుచ్ఛక్తి సరఫరాకు రూ 57,800 లను కేటాయించారు.

మహబూబ్ నగర్ జిల్లా మహబూబ్‌నగర్ తాలూకా కావరాంపేటలో 7 వ్యవసాయావసరాలకు, ఒక పారిశ్రామిక సంస్థకు విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణకై రూ. 31,000 లను కేటాయించారు.

హైదరాబాదు నగరం మల్కాపూర్ కాలనీ, ప్రేమనగర్‌లో 88 గృహావసరాలకు విద్యుచ్ఛక్తి సరఫరాకు రూ. 45,000 లను కేటాయించారు.

మెదక్ జిల్లా మెదక్ పట్టణంలో 1వ్యవసాయావసరాలకు విద్యుచ్ఛక్తి సరఫరాకై రూ. 28,100 లను కేటాయించారు.

హైదరాబాద్ జిల్లా తాండూరు తాలూకా అప్పన్నార్‌లో 45 గృహావసరాలకు, 8 వ్యవసాయావసరాలకు ఒక పారిశ్రామిక సంస్థకు, 30 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరాకై రూ. 47,600 లను కేటాయించారు.

హైదరాబాదు జిల్లా తాండూరు తాలూకా చెన్నూరులో 14 గృహావసరాలకు, 11 వ్యవసాయావసరాలకు, ఒక పారిశ్రామిక సంస్థకు విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణకై రూ. 43,800 లను కేటాయించారు.

వరంగల్ జిల్లా జనగాం తాలూకా విద్దంకి గ్రామంలో 40 గృహావసరాలకు, 18 వ్యవసాయావసరాలకు, ఒక పారిశ్రామిక సంస్థకు, 3 వీధి దీపాలకు విద్యుత్ విస్తరణకు రూ. 91,110 లను కేటాయించారు.

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకా నర్సాపూర్ పట్టణంలో 25 గృహావసరాలకు, 84 వీధి దీపాలకువిద్యుచ్ఛక్తి విస్తరణకు రూ. 20,500 లను కేటాయించారు.

హైదరాబాదు సుల్తాన్‌బజారులోని వైద్యకళాశాల నూతన భవనాలకు [illegible] రూ. 89,900 లు మొత్తం మంజూరు చేయబడింది.

యుద్ధప్రచారాలను నిల్పివేయటానికి రష్యాతో చర్చలు

అమెరికా వాంఛిస్తున్నట్లు వెల్లడి

వెనీనా, ఏప్రిల్ 8

అమెరికా రష్యా ప్రజల మధ్య ఉభయదేశాల విభాగాలకు సంబంధించిన సమాచార వినిమయానికిగల అవకాశాలను గురించి పరిశీలించే విషయమై అమెరికా సోవియట్ యూనియన్‌తో చర్చలు జరుపుదామనుకొంటున్నది.

ఈవిషయమై రష్యా ప్రభుత్వానికి పంపిన ఒక ఆహ్వాన యోగ్యపద్ధతిని ఆలోచించేటందుకు అమెరికా వీధంగా ఉంటుందని ఇక్కడజరిగే 17రాజ్యాల నిరాయుధీకరణ సమావేశంలో అమెరికా ప్రతినిధి శ్రీ ఆర్థర్ హాన్. డీన్ గురువారం వెల్లడించారు.

అమెరికన్, సోవియట్ సహాధ్యక్షులు చర్చించటానికి ఇంతవరకు ఒప్పుకున్న ఒకేఒక విషయం యుద్ధ ప్రచారం ఆపివేయటం గురించి. ఈ అంశాన్ని నిరాయుధీకరణ సంఘం చర్చిస్తున్నది.

సోవియట్ ప్రతినిధి శ్రీ వలెరియన్ జోరిన్ యుద్ధ ప్రచారము మానవజాతి పైరుధ్యమయిన నేరమంటూ దానిని బహిష్కరించాలని ఆ సమావేశములో చెప్పారు. అలాంటి సమాచారం న్యాయవిరుద్ధమని తేల్చేటందుకు జాతీయముగా చట్టం రూపొందాలన్నారు.

యుద్ధప్రచారం ఆపివేయటానికి సోవియట్ యూనియన్ ప్రతిపాదించిన పద్ధతి కొత్తగా కాలదని శ్రీ డీన్ అన్నారు. అలాంటి ప్రచారాన్ని ఆపుచేయటం మాత్రమే కాలదని, మరింత సన్నిహితమైన అంతర్జాతీయ వాతావరణం సృష్టించేటందుకు శాంతి కృషి అవసరమని అన్నారాయన.

—...

కమ్యూనిస్టు గోరిల్లాలు, వియత్నాం సైనికులకు యుద్ధంలో 63 గురి మృతి

సైగాన్, ఏప్రిల్ 8

మధ్యవియత్నాంలో రెండుకోలల యుద్ధఫలితంగా 60 మంది కమ్యూనిస్టు గోరిల్లాలు, 13 మంది ప్రభుత్వ సైనికులు, గ్రామస్థులు మరణించారని తెలిసింది.

ఉన్ని పరిశ్రమపై ఖాదీకమీషన్ సమావేశపు తీర్మానాలు

హైదరాబాద్, ఏప్రిల్ 8

శ్రీ యం. లక్ష్మయ్యగారు యీ క్రింది విధంగా ఒక పత్రికా ప్రకటన చేశారు:

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్ని పారిశ్రామికులు 2,64,000 కేవలము ఉన్ని పరిశ్రమపై ఆధారపడి జీవనము గడుపుచున్నారు. వీరు అన్ని రంగాలలోను వెనకబడియున్నారనుటలో సందేహం లేదు. మన భారత దేశమునకు స్వరాజ్యము లభించిన పిదప మన ప్రభుత్వం నిరుద్యోగమును నిర్మూలించుటకు గాను చిన్న పరిశ్రమలను అభివృద్ధి పరచుటకు గాను కోట్లకొలది ధన సహాయము చేయుచున్నది.

అన్ని పరిశ్రమలలో ప్రాధాన్యమైన ప్రత్యేకమైన పరిశ్రమలలో ఉన్ని పరిశ్రమ గూడ ఒకటి. ఈ పరిశ్రమ అభివృద్ధికై పారిశ్రామికులు ఉన్ని పారిశ్రామిక సంఘములను స్థాపించుకొని తమ ఆర్థిక ఇబ్బందులను దూరం చేసుకొనుటకు సర్వ ప్రయత్నములు చేసుకొనుచున్నారు.

ఈ ఉన్ని పరిశ్రమ ఖాదీపరిశ్రమకు సమానముగ పరిపోషించ తగినక అఖిల భారత ఖాదీ మరియు గ్రామోద్యోగ కమీషన్ వారిని ఉన్నిపరిశ్రమను ఖాదీ పరిశ్రమగా గుర్తించగలరని 1954 నుండి కోరగా గుర్తించిరి. ఖాదీ పరిశ్రమల అభివృద్ధి సౌకర్యములు నుండి కొనుగోలుదారులకు కమీషన్ రు. 1 కి 0-19 న యా పైసలు ఇచ్చుటకు మాత్రమే అంగీకరించిరి. ఒకరెండు సంవత్సరముల తరువాత విస్కారణముగా ఆంధ్రప్రదేశ్‌లోని ఉన్ని పారిశ్రామిక సహకార సంఘముల నుండి (3,00,000) మూడులక్షల రూపాయలను తిరిగిసంఘములనుండి వసూలు చేయవెంచి ఉన్నిసంఘములకురానున్న మొత్తముల నుండి అవుకొనిరి. అట్టి మొత్తము రూపాయలను అవుకొనుట అవ్యాయమనియు తిరిగివ్వుమని ఎన్నియో సార్లు కోరినప్పటికి వినివినుచుకొనకుండాయున్నారు. ఇట్టి రూపాయలు అవుటలో ప్రతి సంఘములో ఆర్థిక ఇబ్బందులు కలిగి ఉత్పత్తి ఆగిపోయి కమీషన్ వారికే అవలసిన మొత్తముకన్న ఎక్కువ నష్టము పారిశ్రామికులకు వాటిల్లినది.

ఖాదీ కమీషన్ వారు పెట్టుచున్న యిబ్బందులను పురస్కరించుకొనిఆంధ్రప్రదేశ్‌లోని ఉన్నిపారిశ్రామిక సహకార సంఘముల ప్రతినిధులు 1931 డిసెంబరులో ఉన్నిపారిశ్రామిక కేంద్ర సహకార సంఘ అధ్యక్షులగు శ్రీ దర్గా దుర్గయ్యగారి అధ్యక్షతన సమావేశమై పారిశ్రామికుల యిబ్బందులను పరిశ్రమలో యుండు యిబ్బందులను చర్చించిన మీదట తీర్మాన రూపంలో ఖాదీ కమీషన్ వారికి నివేదించుట జరిగింది. అప్పటి నుండి ఇప్పటివరకు కమీషన్ వారు ఎటువంటి ఆలోచన చేయకుండా తిరిగి 19-8-1962 లో ఉన్నిపరిశ్రమ సహాయార్థము కల్పించబడిన కొనుగోలుదారునకుఇచ్చుచున్న 0-19 న పై. కమీషన్ కు బదులు 0-10 న. పై. యివ్వవలయునని ఆర్డరు పంపించివారు.

ఖాదీ కమీషన్ వారి అధ్యర్యమున ఎన్నో పరిశ్రమలు నడిపించబడుచున్నవి. మొత్తము పరిశ్రమల నుండి ఉన్ని పరిశ్రమను మరియు నిల్కు పరిశ్రమను విడదీయుట చాలా అన్యాయము. అంతే కాకుండా ప్రతి పరిశ్రమ వృద్ధికి ఎంతో ఖర్చుచేసి పరిశ్రమ అభివృద్ధి పరుస్తూ యున్నారు. ఈ ఉన్ని పరిశ్రమ అభివృద్ధి కొరకు యే మాత్రం ఖర్చు చేయకుండుట విచారించవలసిన విషయమే కాకుండా ఉన్న కొద్దిపాటి సహాయమును తగ్గించుటలో ఉన్ని పరిశ్రమను దనదనము నశింపజేయుటయే అగును కమీషన్ వారు తగ్గించుచున్న రిబేటుతో 2,46000 ఉన్ని పారిశ్రామికులకు దివదినము నిరుద్యోగము పర్యవసించు కనుక ప్రస్తుతము 0-19 పై. పై. కి బదులు 0-10 న. పైసలు చేసి పంపించిన ఆర్డరును తిరిగి ఆలోచించవరకు నిలిపివేసి కేంద్ర ప్రభుత్వము స్టేట్ ప్రభుత్వము ఉన్ని పరిశ్రమ అభివృద్ధి కొరకు ఆలోచించవలసిన అవసరమెంతైనా యున్నదని ఈ ఖాదీపారిశ్రామికుల పరిశ్రమ అభివృద్ధి ఎంతయినా తోడ్పడగలదు.

.....

భద్రాచలంలో శ్రీరామనవమి ఉత్సవాలు

యాత్రికులకొరకు సెంట్రల్ రైల్వే అదనపు యేర్పాట్లు

సికింద్రాబాదు, ఏప్రిల్ 8

శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంలో భద్రాచలం వెళ్ళగోరు యాత్రికుల సౌకర్యములకొరకు సెంట్రల్ రైల్వే అధికారులు యీనెల 6 వ తేదీ నుండి 23 తేదీ వరకు విజయవాడ - భద్రాచలంరోడ్డు మధ్య అదనపు రైళ్ళు నడుపనిశ్చయించారు ఈ ప్రత్యేక యేర్పాట్ల దృష్ట్యా పండుగసమయంలో యెక్కువయ్యే యాత్రికుల రద్దీ సరుకాటు కాగలదని భావించబడుచున్నది.

దీనితోపాటు కాజీపేట - విజయవాడ; డోర్నకల్ - భద్రాచలంమధ్య నడుచు ప్యాసింజెర్ రైళ్ళకు అదనపు బోగీలు నేర్పాటు చేయుటకు సికింద్రాబాదు డివిజనల్ రైల్వే అధికారులు నిశ్చయించారు. భద్రాచలంరోడ్డు రైల్వేస్టేషనువద్ద ప్రయాణీకుల సౌకర్యార్థం కాలాక్షేప బుకింగ్ ఆఫీసులు తెరవబడతాయి.

లేఖిపాళి

సంగారెడ్డి టౌన్ మున్సిపాల్టీ అసమర్థత

అయ్యా!

మెదక్ జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో టౌన్ మునిసిపాలిటీ పరిపాలన జరుగుచున్నది. కాని పట్టణ వెలుపల వున్న ఆఫీసుల ప్రాంతముతప్ప ఊరిలో సౌకర్యాలుగాని, శుభ్రతగాని లేకపోవటము వలన స్థానిక ప్రజలు, ఉద్యోగస్థులు, యితర ప్రాంతాల నుండి వచ్చేవారు అనేక యిబ్బందులు పడుచున్నారు.

ఊరంతయూ మురికి నీటితో దుర్గంధపూరితమై వుంటుంది. వారానికో పారి మురికి కాల్వలు కాగుచేస్తారు. కాని ఆ కాల్వలు సరిగా లేనందున ఎప్పటికప్పుడే మట్టితో నిండి పోవుచూటాయి. ఊరిలోని మరుగుదొడ్లు కూడా రోజూ కాగు చెయ్యటములేదు.

రాత్రి 11 గంటల తర్వాత వీధి దీపాలు ఉండవు. దినివలన దొంగతనాలకు అవకాశము కలుగుచున్నది. సంగారెడ్డిలో యిటీవలే అనేక దొంగతనాలు జరిగాయి కూడా. ఇక్కడ శుక్రవారము శూరగాయల సంత, మంగళవారం పశువుల సంత జరుగుతాయి. దానికి సరయిన మార్కెట్ లేదు వీధులన్నీ ఆక్రమించి అమ్మకాలు జరుగుతాయి. మునిసిపాలిటీ కనీసం ఒక మార్కెట్ అయినా నిర్మించాలి.

సంగారెడ్డిలో కాలువకు, కాలికలకు ప్రత్యేక ఉన్నత పాఠశాలలు, ప్రాథమికపాఠశాలలువున్నాయి. కాని సాయంసమయాలలో విశ్రాముముగా వుండేటందుకు కనీసం ఒక పార్కు లేదు. ఉన్న పార్కు పాడుబడింది. అందులో వందుల వివరం ఎక్కువ. ఇదంతా మునిసిపాలిటీ పరిపాలన అసమర్థత వలననే జరుగుతున్నది. ఇప్పటికయినా ఈ కనీస సమస్యలు తెయ్యాలని అర్థిస్తున్నాను.

ఇట్లు
సంగారెడ్డి ఒక పౌరుడు

——

భువనగిరి మున్సిపాల్టీకి విజ్ఞప్తి

అయ్యా!

భువనగిరిమంచివాగు పారకేంద్రము. గంజ్‌కు ఆనుకొని దామన్‌కోట్ ఉన్నది. కొన్ని వార్డులు దినదిన అభివృద్ధి చెందుచున్నా దామన్‌కూల్ ఎద్దు, వ. ముదాన్‌వాడు. రజకవాడ, హరిజనవాడలు మాత్రము అభివృద్ధి చెందకపోవడం విశేషంగా విచారకరం. ఇక్కడ నివసిస్తున్న పేద ప్రజలు తమ జీవితం అభివృద్ధికొరకు ఎన్నియోసార్లు పురపాలక సంఘాన్ని అరించటం ఫలితం కనిపించకపోవడం మిక్కిలి దురదృష్టకరం. వీరప్రజలకు ముఖ్య అవసరమైన మంచినీటివాలు అధికారులవద్ద ఉన్నవి. నీళ్ళతరువాత చెప్పుకోదగ్గది మరుగుదొడ్లలోపం. భువనగిరి అనుపయోజనము కొరకు కొన్ని వార్డులలో మరుగు దొడ్లు మంజూరు పాలీ పర్చబడినాని పైన పేర్కొన్న వార్డు ప్రజలకు అంతటి భాగ్యంలేదు. రద్దీగా నున్నటి నందులలోఉన్న ఈ ప్రాంతంలో వీధిదీపాలు అసలేలేవు. వర్షాకాలములో బయటి నీరు ఇండ్లలో కేవలం ఇంటిలోనీరు బయటికివెళ్ళే మార్గాలేదు. పురపాలక సంఘం వెంటనే తగుచర్యలు తీసుకొని పై వార్డులలో నివసించే ప్రజల కష్టాలు తీర్చడం ఆరోగ్యదాయకం పురపాలక సభ్యులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల విషయములో పక్షపాతం లేకుండ శ్రద్ధ వహిస్తారని, ప్రజలకు ఈ కనీస సౌకర్యాలు కలిగిస్తారని ఆ వార్డు ప్రజానీకం విశ్వసించుచున్నది.

ఇట్లు
బాధితులు.

.....

ఆర్మూర్ విద్యుత్ సరఫరా దుస్థితి

అయ్యా!

ఆర్మూర్ నగరము ఇంచుమించు 5 సంవత్సరములనుండివిద్యుత్ దీపములతో వెలిగిస్తున్నది. కాని సమీపప్రజలకు ఇబ్బందులు గంటల కొద్దివ్యాయము కరంట్ ఫేల్ కావడమువల్ల రాత్రులయందు యిబ్బంది కలుగుచున్నది. ముఖ్యంగా విద్యార్థుల యిబ్బందులు చేరే చెప్పాల్సిన వలేదు. అధికారులు తగుచర్య తీసుకుని కరెంటు సప్లయి క్రమముగా నుండునట్లు చేస్తారని ఆశిస్తున్నాను.

ఇట్లు,
జి. సదానందం.

ఓటర్ల జాబితాలో పేరునమోదువిధానం

హైదరాబాదు, ఏప్రిల్ 9

శాసనమండలికి సంబంధించిన పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజక వర్గాల ఓటర్ల జాబితాలను 1962 జనవరి 10 వ తేదీన ప్రచురించారు. ఉత్తర సర్కారు (శ్రీకాకుళం, విశాఖపట్టణము జిల్లాలు), మధ్యసర్కారు (తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలు), దక్షిణసర్కారు (కృష్ణా, గుంటూరు జిల్లాలు)ల నట్టి ప్రజా నియోజక వర్గాలు. ఉత్తర సర్కారు (శ్రీకాకుళం, విశాఖపట్టణము), మధ్యసర్కారు (తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలు), కృష్ణా, గుంటూరు ఉపాధ్యాయుల నియోజక వర్గాలముంది రెండుసంవత్సరాల కొక పాలి జరిగే ఎన్నికలు 1962 మే-జూన్‌లో జరుగనున్నవి. అంతేగాక తూర్పు తెలంగాణా ఉపాధ్యాయ (నిజామాబాదు, ఆదిలాబాదు, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండజిల్లాలు) నియోజక వర్గంనుండి యొన్నికయిన శ్రీ కె. వి. నారాయణరెడ్డి ఆంధ్రప్రదేశ్ శాసన సభకు ఎన్నికయిన కారణముగా ఆ నియోజకవర్గం నుండి ఉపఎన్నిక జరగాల్సిఉంది. పైనియోజక ఓటర్ల జాబితాలలో యింతవరకు పేర్లునమోదు కాని వ్యక్తులు, పేరు నమోదుచేయించదలచిన వ్యక్తులనుండి పేర్లనమోదువిధానాలను తెల్పగోర్తూ ప్రభుత్వానికి అనేకతీర్పులు వచ్చాయి- 1960 సం. ఓటర్ల నమోదు నియమావళిలోని 26.81(-5-) మాత్రాంశమునకు రించి పట్టభద్రుల నియోజక వర్గము ఓటర్ల జాబితాలో పేరు నమోదుకు ఫారం 19సి ఉపాధ్యాయ నియోజక వర్గము ఓటర్లజాబితాలో పేరు నమోదుకు ఫారం 19సి పూర్తిచేసి నియోజక వర్గానికి సంబంధించిన ఓటర్ల నమోదు అధికారికి పంపాలనీ, 0-6 వయస్సైనల విలువగల నాన్ జుడిషియల్ స్టాంపులేక అంటించే స్టాంపులేక స్టాంపు పేపరుగానీ ఫారంతోపాటు జతచేయాలనీ ప్రభుత్వము వివరించదలచింది. ఓటర్లనమోదు అధికారులు దిగువ విధముగా ఉన్నారు:

పట్టభద్రుల నియోజక వర్గము:- తూర్పుసర్కారు: (ఓటర్ల నమోదు అధికారి) విశాఖపట్నం కలెక్టరు పర్సనల్ అసిస్టెంటు. మధ్య సర్కారు: తూర్పుగోదావరి కలెక్టరు పర్సనల్ అసిస్టెంటు. కృష్ణా ఉపాధ్యాయులు: కృష్ణాకలెక్టరు పర్సనల్ అసిస్టెంటు, గుంటూరు: గుంటూరు కలెక్టరు పర్సనల్ అసిస్టెంటు, తూర్పు తెలంగాణా: వరంగల్ కలెక్టరు పర్సనల్ అసిస్టెంటు.

ఓటర్ల నమోదుకు దరఖాస్తులు అందిన 7రోజులలో ఓటర్ల నమోదు అధికారి ఆక్షేపణలను ఆహ్వానిస్తారు. తరువాత నిర్ణీత పద్ధతిన సంబంధిత జాబితాలో పేరు నమోదు చేస్తారు.

——

లేళ్ళాపల్లిలో సహకార సంఘం గోదాంకు శంకుస్థాపన

సంగారెడ్డి, ఏప్రిల్ 8

సంగారెడ్డి నర్సిలలో యున్న చేక్‌మాల్‌లో లాల్జీపైబాబు కోఆపరేటివ్ సొసయిటీ యొక్క గోదాముకు శంకుస్థాపన శ్రీ జి. చంద్రశేఖరము (సహకార సంఘముల రిజిస్ట్రారు)చే గావింపబడినది. శ్రీమాధవరావు అన్వారి (అధ్యక్షులు హైదరాబాదు సెంట్రల్ కోఆపరేటివ్ యూనియన్) సభకు అధ్యక్షత వహించిరి. శ్రీ జి. చంద్రశేఖరం కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీకి గావించిన సదుపాయాలను గూర్చి తెలుపుతూ వాటిని సద్వినియోగ పరచుకొన వలసిందిగా కోరారు. శ్రీ మాధవరావు శ్రీ లక్ష్మారెడ్డి, శ్రీ బి. నర్సింహారెడ్డి గారలుకూడ మాట్లాడారు. శ్రీ ఎస్. వి. పురుషోత్తమాచార్యగారు మాట్లాడుతూ శ్రీ కె. రామభద్రరావు (డిప్యూటీ రిజిస్ట్రారు సహకార సంఘములశాఖసంగారెడ్డి)తమసొసైటికి గాకుండ్రి ఆ శాఖలో గూడ చాలా సహాయముచేయుచూ ఉన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

——.....

అలైలో బ్రిటన్‌కు శ్రీయుథాంట్ రాక

న్యూయార్కు, ఏప్రిల్ 8

బ్రిటిష్ ప్రభుత్వ ఆహ్వానముపై లక్ష్యరాజ్యసమితి కాలాక్షేప ప్రధాన కార్యదర్శి శ్రీయుథాంట్ అలైలో లండన్‌కు వెళ్లారు. ఆ అవకాశమును వినియోగించుకుని బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధులతో శ్రీఠాంట్ ముచ్చటిస్తారు. కాంగోసమస్యగురించి, సమితి అర్థిక విషయాలూ పరిశీలనకువస్తవి.

ప్రభుత్వ ముద్రణాలయం మేనేజర్ల సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

ప్రభుత్వ ముద్రణాలయాల మేనేజర్ల సమావేశం న్యూఢిల్లీలో 1962 ఏప్రిల్ 9వ తేదీన ప్రారంభమవుతుంది. వాణ్ణి రోజులపాటు జరిగే యీ సమావేశానికి కేంద్ర వర్తకం, గృహ నిర్మాణ, సరఫరా మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ టి. శివశంకర్ ప్రారంభోత్సవం జరుపుతారు.

కలకత్తా, నాసిక్, ఢిల్లీ, అలిఘర్, సిమ్లాలలోగల భారత ప్రభుత్వ ముద్రణాలయాల మేనేజర్లు యీ సమావేశములో పాల్గొంటారు. భారత ప్రభుత్వ ముద్రణాలయాలలో వాడ్యాతను పెంపొందించడానికి, ఉత్పత్తిలో పొదుపు సాధించడానికి భారత ప్రభుత్వము నియమించిన సంఘం సిఫార్సును అనుసరించి ఈ సమావేశము ఏర్పాటు చేయబడింది. ముద్రణ ప్రమాణాలను పెంచడానికి వీలుకలిగించే ఉత్పత్తి శక్తి, మేనేజ్‌మెంటు వంటి విషయాలు యీ సమావేశములో చర్చకు వస్తాయి.

హిందీలో ముద్రణ పాఠశాలను పెంపొందించడానికి, ప్రాంతీయ భాషలలో ముద్రణ ఏర్పాట్లు, శాస్త్రీయ ప్రచురణల ముద్రణ, యంత్రాల ప్రమాణీకరణ మొదలైన వాటికి సంబంధించిన విషయాలుగూడ ఇందు చర్చకు వస్తాయి.

మంత్రి శ్రీ మీర్ అహమదు అలీఖాన్ జిల్లా ఘనపురం దర్శన

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 8

భవన నిర్మాణము, రహదారుల మంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ మహబూబ్‌నగర్ జిల్లా జిల్లా ఘనపురమును యీనెల 8 న దర్శించారు.

మంత్రి రాకసందర్భమునపర్యాటు చేయబడిన సమావేశంలో శ్రీ రాంచందర్ రావు స్వాగతం చెప్పారు.

గ్రామస్థులు కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి జాతి శ్రేయస్సుకు పాటుపడాలని మంత్రి కోరారు.

సభకు శ్రీ రామేశ్వర్ రావు ఎం. పి. అధ్యక్షత వహించారు. నవనిర్మాణ సమితి అధ్యక్షులు శ్రీ జగన్నాథరెడ్డి వందన సమర్పణతో కార్యక్రమము ముగిసింది.

నేడే చూడండి! నేడే చూడండి!

దీపక్ మహల్ హైదరాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-00, 9-30.

శ్రీ నివాస్- వరంగల్.
—నవయుగ విడుదల.

నేడే చూడండి! నేడే చూడండి!!

శ్రీ వెంకటేశ్వర ప్రొడక్షన్స్
సమర్పించు నరసూవారి

శ్రీ వల్లీ కళ్యాణం
(సుబ్రహ్మణ్యస్వామి పుణ్యకథ) (తెలుగు)

నటీనటులు: పద్మిని, రాగిణి, శివాజీగణేశన్, చంద్రబాబు, టి. ఆర్. మహాలింగం

అశోక్ హైదరాబాద్ ఆటలు: 3-15, 6-30, 9-30 గం॥
మనోహర్ సికింద్రాబాద్ ఆటలు: 6-30, 9-30.

—వాణి విడుదల.

16 వ సంయుక్త వారం

జగపతి పిక్చర్స్:

ఆరాధన

కమల్ హైదరాబాద్ 2 ఆటలు: 6-00, 9-30
సెలెక్ట్ బొల్లారం. 3 ఆటలు 3-30 6-0 9-30

మరియు లక్ష్మి- వరంగల్

—వాణి రిలీజ్

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd. Golkonda PrintingPress Hyderabad A.P.